# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్ వార్త

## కెసి వేణుగోపాల్‌కు స్వాగతం పలికిన రేవంత్ రెడ్డి



**శంషాబాద్ ఆగస్టు5,ప్రభాతవార్త :** ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ శనివారం శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు.కేసి వేణు గోపాల్‌కు స్వాగతం పలకడానికి కాంగ్రెస్ కార్యకర్తలు ,నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ,తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జీ పార్లమెంట్ సభ్యుడు మాణిక్ రావు,టి వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్, కుసుమ కుమార్,శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్,మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్,తదితరులు వేణుగోపాల్‌కు స్వాగతం పలికారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

**-మండల ప్రజాపరిషత్ సమావేశంలో జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్**





నందిగామ మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్

**నందిగామ ఆగస్టు5,ప్రభాతవార్త :** వర్షాకాలం కాబట్టి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజాప్రతినిధులు,అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ అన్నారు.శనివారం మండల కేంద్రమైన నందిగామలో ఎంపిపి ఎం.ప్రియాంక శివశంకర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన మండల ప్రజాపరిషత్ సాదరణ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు...ఆపరిశుభ్రత కారణంగా కలరా,మలేరియా,డెంగ్యూ,టైపాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న కారణంగా ప్రతి ఒక్కరూ ఇండ్ల ముందు,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.ధనిసింగ్ తండాలో అంగన్‌వాడీ కేంద్రం ఉందని చాకలిధని గుట్ట తండా,తాటిగడ్డ తండాలలో చిన్నారి బాలబాలికల కోసం అంగన్‌వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని చాకలిధని గుట్ట తండా సర్పంచ్ జెట్టావత్ రాజు నాయక్ సభ దృష్టికి తెచ్చారు.వర్షం వస్తే కరంటు ఇబ్బందులు తప్పడం లేదని ఎళ్లనాటి కాలం చెల్లిన విద్యుత్ స్తంభాలను తొలగించి కొత్తగా పునరుద్దరించాలని సర్పంచ్‌లు కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, చంద్రాపాల్ రెడ్డి,దేపల్లే కుమారస్వామి గౌడ్,కాట్న లత,సర్పంచ్‌లు గోవిందు,అశోక్,జెట్ట కుమార్, జెట్టావత్ రాజు నాయక్,ఎనుగొండ రమేష్ గౌడ్,మేకగూడ ఎంపిటిసి రామావత్ రాజు నాయక్, ఎంపిడివో బాల్ రెడ్డి,తహసీల్దారు జహిరుద్దిన్,ఆయాశాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## రేపు మండల సర్వసభ్య సమావేశం

**దౌల్తాబాద్, ఆగస్టు 5 ప్రభాతవార్త:** ప్రతీ మూడు నెలలకోసారి ప్రజా సమస్యలపై చర్చించేందుకు నిర్వహించే మండల సర్వసభ్యసమాశాన్ని సోమవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తిరుమలస్వామి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపీపీ అధ్యక్షతన ఉదయం 11:30 గంటలకు జరిగే సమావేశానికి అన్నీ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**మొయినాబాద్, ఆగస్టు 5 ప్రభాతవార్త:** మొయినాబాద్ నుంచి భాస్కర్ ఆసుపత్రి వైపునకు ద్విచక్రవాహనం వెళుతుండగా రాధాస్వామి సత్సంగ్ దగ్గరకు రాగానే బైక్‌పై ఉన్న విగ్నేచారి (19)ని వెనుక నుంచి వచ్చిన సిమెంట్ ట్యాంకర్ బలంగా ఢీకొట్టింది. పల్సర్ వాహనంపై వెళుతున్న విగ్నేచారికి తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే చనిపోయాడు. ఎస్ఐ రామచందర్ జి తెలిపిన వివరాల ప్రకారం మృతుని బంధువు కమ్మరి మహేష్ చారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కొడంగల్ ప్రాంతంలో పరిశ్రమలను స్థాపించండి

**-అసెంబ్లీ సమావేశంలో మాట్లాడిన ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి**

**కొడంగల్,ఆగస్టు5,ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి శనివారం కొడంగల్ ప్రాంతం కర్ణాటక రాష్ట్రం సరిహద్దులో ఉండడం వలన యువకులు,నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం కోసం పరిశ్రమలను స్థాపించాలని మాట్లాడారు.కొడంగల్ నియోజకవర్గం కర్ణాటక సరిహద్దును కల్గిఉండడంతో వికారాబాద్, మహబూబ్‌నగర్,నాగర్‌కర్నూల్ జిల్లాలతో అనుసంధానమై ఉంటుందన్నారు.కొడంగల్ నుండి యువత ఉపాధి,ఉద్యోగాల కోసం హైదరాబాద్,ముంబాయి, దుబాయ్,బెంగళూరు వంటి ప్రాంతాలకు వలసలు వెళ్ళుతున్నారన్నారు.ఐటీ శాఖమంత్రి కేటీఆర్ నియోజకవర్గంను దత్తత తీసుకున్న నేపథ్యంలో దౌల్తాబాద్ మండలం చంద్రకల్ గ్రామంలో 100 ఎకరాల భూములను పరిశ్రమల స్థాపనకోసం టీఎస్ఐఐసీ,ప్రభుత్వంకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని అందుచేత పరిశ్రమలను స్థాపించాలని అసెంబ్లీలో ఎమ్మెల్యే కోరారు.

# పట్టా భూముల్లో దాదాగిరీ!

**✦ రిటైర్డ్ అధ్యాపకుల గోడు పట్టించుకోని పోలీసులు ✦ చేతులెత్తేసిన ఎమ్మెల్యేలు ✦ కోర్టు జోక్యంతో కేసు నమోదు**

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** బీఆర్ఎస్ నేతల ఆగడాలు రోజు రోజుకు శృతిమించుతున్నాయి. పట్టా భూములను బలవంతంగా స్వాధీనం చేసుకునేందుకు దౌర్జన్యాలకు దిగుతున్నారు. పెద్దేముల్ మండలంలో ఓ రిటైర్డ్ అధ్యాపకుల దంపతుల భూములను కొల్లగొట్టేందుకు కొంతమంది నేతలు ప్రయత్నాలు చేశారు. వారి భూముల్లో అక్రమంగా చొరబడి యంత్రాల సహాయంతో పొలాన్ని ధ్వంసం చేశారు. ఈ భూములు తమవని కాళ్లా వేళ్లా పడి ప్రాధేయపడినా ఫలితం లేకపోయింది. తమకు న్యాయం చేయాలని పోలీసుస్టేషన్‌ను ఆశ్రయించినా పట్టించుకోలేకపోయారు. తన శిష్యుడైన వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్‌ను, తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డిని ఆశ్రయించారు. కానీ వారికి న్యాయం జరుగలేకపోయింది. చివరకు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కోర్టు ఆదేశాలతో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సి వచ్చింది. వివరాల్లోకి వెళదామా.. వికారాబాద్ ఎస్ఏపీ కళాశాలలో పని చేసి రిటైర్డ్ అయిన లెక్చరర్ కృష్ణమూర్తి, ఆయన సతీమణి రిటైర్డ్ టీచర్ టీ.గిరిజాదేవి పెద్దేముల్ మండలం దుగ్గాపూర్‌లో అదే గ్రామానికి చెందిన మాణిక్యమ్మ వద్ద ఐదెకరాల వ్యవసాయ భూములు కొనుగోలు చేశారు. సర్వేనెంబర్ 39లో గిరిజాదేవి పేరిట 2017 లో భూమి రిజిస్ట్రేషన్ చేశారు. ఆ ఐదెకరాల భూమిని అదే గ్రామానికి చెందిన వెంకటయ్య కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నారు. అయితే, ఇదే సర్వేనెంబర్‌లో కొంతమంది హైదరాబాద్ వాసులు ఏడు ఎకరాల 23 గుంటల భూములు కొనుగోలు చేసి ఇతరులకు విక్రయించారు. సదరు భూ యజమానులు వికారాబాద్ జిల్లాకు చెందిన కొంతమంది అడ్వకేట్లు, ఓ సంఘం నాయకునికి విక్రయించారు. అయితే.. ఈ క్రమంలో పెద్దేముల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్, దుగ్గాపూర్‌కు చెందిన వ్యక్తులు బోయిని శ్రీనివాస్, బోయిని బాలయ్య, స్థానికేతరుడైన జీ.నందకుమార్ తదితరులు జూన్ 30న గిరిజాదేవి వ్యవసాయ పొలంలో చొరబడి యంత్రాల సహాయంతో హద్దులు చెరిపివేశారు. సర్వే నిర్వహిద్దామని చెప్పినా వినకుండా పొలంలో పంటను ధ్వంసం చేసి కాల్వలు తవ్వేశారని గిరిజాదేవి, కౌలు రౌతు వెంకటయ్య వాపోయారు. తాము అడ్డుకునేందుకు వెళ్లగా





చంపుతామని బెదిరించారని వారు ఆరోపిస్తూ పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. అయితే, పోలీసులు కేసు నమోదు చేయకుండా కాలకాపన చేశారు. వికారాబాద్ ఎమ్మెల్యే తన శిష్యుడైనందున వెళ్లి తమకు జరిగిన అన్యాయంపై వివరించామని రిటైర్డ్ లెక్చరర్ కృష్ణమూర్తి తెలిపారు. ఆయన తాండూరు ఎమ్మెల్యేకు ఫోన్ చేసి సూచనలు చేశారని, అయినా ఇక్కడ కూడా న్యాయం జరుగులేదని వాపోయారు. చివరకు కోర్టును ఆశ్రయించగా ఆగష్టు 30న కేసు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించారు.

### సీఐ రాంబాబు వివరణ

కోర్టు ఆదేశాల మేరకు కోహీర్ శ్రీనివాస్, జీ.నందకుమార్, బోయిని శ్రీనివాస్, బోయిని బాలయ్యపై ఐపీసీ 427, 447, 506 రెడ్‌విత్ 34, సీఆర్‌పీసీ 156(3) కింద కేసు నమోదు చేశామని తాండూరు రూరల్ సీఐ రాంబాబు తెలిపారు. పూర్తిస్థాయి విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. సీవిల్ కేసుల్లో పోలీసులు మితిమీరి జోక్యం చేసుకోవడం లేదని, అందుకే కొంత మేరకు కాలయాపన జరిగిందని వివరణ ఇచ్చారు.

### వాస్తవాలు తేల్చుకుందాం : కోహీర్ శ్రీనివాస్

కృష్ణమూర్తి, గిరిజాదేవి దంపతుల భూములలోకి తాను ప్రవేశించలేదని, తమ స్నేహితుల భూములలోనే ట్రెంచ్ కొట్టామని బీఆర్ఎస్ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్ స్పష్టం చేశారు. తాము ఎవరిపైనా దౌర్జన్యం చేయలేదన్నారు. వారి భూములకు ఆనుకుని మరో వ్యక్తి రెండు ఎకరాలు కబ్జా చేశాడని, అతనిపై వారి పోరాటం ఉండాలని సూచించారు. ఉద్దేశ్యపూర్వకంగా తనను ఇరికించాలని కుట్ర చేశారని ఆరోపించారు. సర్వే నిర్వహిస్తే ఈ భూములు ఎవరివనేది తేలిపోతుందని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి పనికిమాలిన పనులు మానుకోవాలని సూచించారు. 1967 నుంచి ఇప్పటి వరకు ఆయా సర్వేనెంబరుపై ఎవరిపై డాక్యుమెంట్లు ఉన్నాయో బహిరంగంగా తేల్చుకుందామని శ్రీనివాస్ అన్నారు.

## వనరులు అధికం...అభివృద్ధి శూన్యం

**-లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించిన బిజెపి నాయకులు -సిఎంకు కుర్చీ ఏర్పాటు**



లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు ఏర్పాటు స్థలంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కుర్చీ ఏర్పాటు చేస్తున్న బీజెపి నాయకులు

**జిల్లెడు చౌదరిగూడ, ఆగస్టు 5,(ప్రభాతవార్త):** రంగారెడ్డి జిల్లాలో వనరులు అధికంగా ఉన్నప్పటికి అభివృద్ధి శ్యూన్యంగా ఉందని మాజి ఎంపి కొండ విశ్వేశ్వరరెడ్డి అన్నారు. శనివారం జిల్లెడు చౌదరిగూడ మండలం పద్మారం గ్రామ పంచాయితీలోని లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు స్థల పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మారం గ్రామ పంచాయితీలోని లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు స్థలాన్ని పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల సమయంలో లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు వద్ద కుర్చీ వేసుకుని కూర్చుని ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని ఎన్నో మార్లు చెప్పినట్లు వివరించారు. యుఖ్యమంత్రికి ప్రత్యేక కుర్చీ తీసుకువచ్చి ప్రాజెక్టు నిర్మాణ స్థలంలో వేసి నిరసన తెలిపారు. కుంర్చి వేశామని ముఖ్యమంత్రి ఈ కుర్చిపై కూర్చుని లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు పనులు చేయించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోయిల్‌సాగర్ నుంచి లక్ష్మీదేవిపల్లికి నీరు తీసుకువస్తే కమీషన్‌లు తక్కువగా వస్తాయని ప్రాజెక్టు డిజన్ మార్చి శ్రీశైలం నుంచి నీళ్ల తీసుకువచ్చే ప్రణాళికలు తయారు చేశారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలు పూర్తి అయినప్పటికి చుక్క నీరు అందించనట్లు ఎక్కడ లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయితే నీళ్ళు, నిధులు, నియమాకాల జరుగుతాయని అనుకున్నాము కాని అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం వీటికి విరుద్దంగా నడుచుకుటుందని అన్నారు. ముఖ్యమత్రి రాయసీమను రత్నాల సీమా చేస్తాడు కాని రంగారెడ్డి జిల్లాను మాత్రం అభివృద్ధి చేయరని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జిరగిన అన్యాయం ప్రస్తుత తెలంగాణకు జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ఏర్పాటు అయితే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని భావిస్తే ఇప్పుడు మాత్రం కీడే జరుగుతుందని చెబుకోవచ్చని అన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి అధిక లాభాలు సేకరిస్తు నిధులు మాత్రం వేరే జిల్లాలో ఖర్చు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఇక్కడున్న వేల ఎకరాల భూములను అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. బీజెపి పార్టీ అధికారంలోకి వస్తే పాలమురు ఎత్తిపోత ప్రాజెక్టు ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీజెపి అత్యదిక స్థానాల్లో గెలుపొంది తెలంగాణలో అధికారంలోకి వస్తుందని ఆయన దిమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజెపి జిల్లా అధ్యక్షుడు నర్సింహరెడ్డి, డాక్టర్ ప్రెమ్‌రాజ్, అంజన్‌కుమార్, పాపన్న, అశోక్‌గౌడ్, శ్రీవర్ధన్‌రెడ్డి, ప్రతాప్, మిథున్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, కమ్మరి భూపాలచారి, వెంకటేశ్వర్‌రెడ్డి, కోనెరు శ్రీనివాస్, అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి బిఆర్ఎస్‌లో చేరికలు

**-కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి**



పార్టీలో చేరిన వారికి బిఆర్ఎస్ కండువా కప్పుతున్న కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న పథకాలు, మేడ్చల్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నేతలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ మండలంలోని బండమాదారం గ్రామ కాంగ్రెస్ పార్టీకి చెందిన గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడు సత్యనారాయణ, బిజెపి పార్టీకి చెందిన గ్రామ వార్డు సభ్యులు పాండు, ఈశ్వర్, మాజీ వార్డు సభ్యులు వెంకటేష్, నాగులు, సైలయ్యతో పాటు పది మంది మంత్రి సమక్ష్యంలో బిఆర్ఎస్‌లో చేరగా వారికి పార్టీ కండువా కప్పి మంత్రి అహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేని విదంగా సీఎం కేసీఆర్ అమలు చేశారని తెలిపారు. అదే విదంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి జరిగిందని తెలిపారు. ఈ అభివృద్ధిని చూసి బిఆర్ఎస్‌లో చేరికలు జరుగుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ మహేదర్‌రెడ్డి, పార్టి మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, నాయకులు రాజమల్లారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## కమ్మెటకత్వ కాలువను సందర్శించిన ఎంపి రంజిత్‌రెడ్డి

**శంకర్‌పల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త:** శంకర్‌పల్లి మండలం పొద్దుటూరు గ్రామ పరిధిలోని కమ్మెట కత్వ కాలువను చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు డాక్టర్ గడ్డం రంజింత్‌రెడ్డి శనివారం సందర్శించారు. కాగా చేవెళ్ల మండలం కమ్మెట, శంకర్‌పల్లి మండలం పొద్దుటూరు గ్రామ రైతులతో కాలువ విషయంలో మాట్లాడారు. గత 20 సంవత్సరాల నుంచి కత్వ సమస్యలు ఉన్నాయని, ఇరుగ్రామాల రైతులు ఎంపికి వివరించారు. కాగా కత్వ మరమ్మతులకు తన నిధుల నుంచి రూ.50 లక్షలు మంజూరు చేస్తూ సంబంధిత ఇరిగేషన్ శాఖ, విద్యుత్ శాఖ అధికారులకు పనులు మొదలు పెట్టాలని ఫోనులో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గోవర్ధన్‌రెడ్డి, పొద్దుటూరు సర్పంచ్ ఏనుగు నర్సింహారెడ్డి, కమ్మెట గొల్లగూడ గ్రామాల సర్పంచ్‌లు రాజు, రామచంద్రయ్య, శంకర్‌పల్లి మున్సిపల్ కౌన్సిలర్ గండేటి శ్రీనాథ్‌గౌడ్, మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వాసుదేవ్ కన్నా, మండల టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, ముదిరాజ్ సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు. కత్వ సమస్యలను పరిష్కరించినందుకు ఆయా గ్రామాల రైతులు, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.



కమ్మెట కత్వ కాలువను సందర్శించిన చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు డాక్టర్ గడ్డం రంజింత్‌రెడ్డి.

## ప్రతి పోలీసు అధికారి క్రమశిక్షణతో ఉండాలి : ఎస్పీ కోటిరెడ్డి



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** ఉనిఫాం వేసుకున్నా ప్రతి పోలీస్ అధికారి హోంగార్డు అధికారి నుండి సీనియర్ అధికారి వరకు క్రమశిక్షణతో ఉండాలని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి పేర్కొన్నారు.మన ముందు చట్టవిరుద్ధ సంఘటనలు ఏమైనా జరిగేటప్పుడు పోలీస్ అధికారులు విధులలో ఉన్న లేకున్నా వెంటనే స్పందించాలని సూచించారు.శనివారం జిల్లా పోలీస్ పేరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వీక్లి పరేడ్‌లో జిల్లా ఎస్పీ కోటిరెడ్డి పాల్గొని పరేడ్‌ను పరిశీలించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....విధి నిర్వహణలో ఎంత బిజీగా ఉన్న తప్పనిసరిగా జిల్లాలోని ప్రతి పోలీస్ అధికారి పరేడ్‌లో పాల్గొనాలని బందోబస్తులు ఉన్న వాతావరణం అనుకూలించకపోయిన పరేడ్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లాలోని పోలీస్ అధికారులు,సిబ్బంది తప్పనిసరిగా పరేడ్‌లో పాల్గొనే విధంగా చొరవ తీసుకోవాలని సూచించారు.శనివారం నిర్వహించిన పరేడ్ పోలీస్ అధికారులు,సిబ్బంది,అందరూ చాలా బాగా చేశారు.క్రమశిక్షణ,సమయపాలన,శారీరకంగా ఫిట్నెస్ మొదలగు అంశాలు పరేడ్ల ద్వారా పోలీస్ అధికారులకు సిబ్బందికి అలవాటు అయ్యే సుగుణలు అని పేర్కొన్నారు.జిల్లా పోలీస్ డిపార్ట్‌మెంట్ అన్ని విభాగాలలో మంచిపేరు తెచ్చుకుంటుంది.హోం గార్డు అధికారి నుండి సీనియర్ అధికారి వరకు ప్రతి ఒక్కరూ మంచిగా అందరూ కలిసి మెలిసి ఒక టీమ్ వర్క్‌లాగా పని చేయబట్టే జిల్లాకు మంచి పేరు వస్తుందని పోలీస్ స్టేషన్‌లో పనిచేసే పోలీస్ అధికారులు,తమ వద్దకు వచ్చే ఫిర్యాదుదారులతో ఏఆర్ పోలీస్ అధికారులు ఖైదీలను కోర్ట్ ముందు హాజరుపరిచే సమయంలో గన్‌మెన్ అధికారులు,విఐపి,వివిఐపిలకు సెక్యూరిటీ ఇచ్చే సమయంలో క్రమశిక్షణతో అప్రమతంతో హుందాతనంతో సమయస్ఫూర్తిగా విధులలో పాల్గొనాలని ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో ఉండి ప్రతి పోలీస్ అధికారి డిపార్ట్‌మెంట్‌కు మంచిపేరు వచ్చే విధంగా పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా వీక్లి పరేడ్‌లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ నర్సింహులు,ఏఆర్ డిఎస్పి వీరేశం,ధరూర్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామకృష్ణ,వికారాబాద్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్,ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి,వికారాబాద్ సబ్ డివిజన్ పోలీస్ సిబ్బంది,ఏఆర్ పోలీస్ సిబ్బంది,క్యూఆర్‌టి పోలీస్ సిబ్బంది,హోం గార్డు అధికారులు,డాగ్‌స్క్వాడ్ అధికారులు,మొత్తం 162మంది అధికారులు పరేడ్‌లో పాల్గొన్నారు.

## ఔటర్ సర్వీస్‌రోడ్డుపై చెత్త..అపరిశుభ్రత

**-పట్టించుకోని మున్సిపల్, ఓఆర్ఆర్ అధికారులు -దుర్వాసనతో వాహనదారుల ఇబ్బందులు**



ఓఆర్ఆర్ సర్వీస్‌రోడ్డుపై చెత్త డంపింగ్ చేసిన దృశ్యం

**ఘట్‌కేసర్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** ఓఆర్ఆర్ సర్వీస్‌రోడ్డుపై చెత్త డంపింగ్ చేస్తుండటంతో అపరిశుభ్రత నెలకొంది. ఘట్‌కేసర్ నుంచి పెద్దఅంబర్‌పేట్ వైపుకు వెళ్లే సర్వీస్‌రోడ్డు చెత్తకు నిలయంగా మారుతున్నది. ఈరోడ్డు మీదుగా ప్రయాణించే వాహనదారులు ఇష్టానుసారంగా చెత్తను తెచ్చి ఇక్కడ వేసి పోతున్నారు. కోళ్ల వ్యర్థాలను తెచ్చి ఇక్కడ వరద కాలువ వంతెన కింద వేస్తుండటంతో దుర్గంధం వ్యాపిస్తుంది. ఇటు వైపుగా వెళ్లే వాహనదారులు దుర్వాసన భరించలేక ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. చెత్త డంపింగ్‌పై అధికారులు ఏలాంటి హెచ్చరికలు జారీ చేయకపోవడం, ప్రజల బాధ్యతారాహిత్యంతో సర్వీస్‌రోడ్డుపై అపరిశుభ్రమైన వాతావరణం నెలకొంది. సర్వీస్‌రోడ్డుపై మట్టిని తొలగించే పనులు చేయిస్తున్న ఓఆర్ఆర్ అధికారులు, చెత్తను మాత్రం ముట్టుకోకుండా వెళ్తున్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలోకి వచ్చే రోడ్డుపై అధికారుల నిర్వహణ లోపం కలిపిస్తున్నది. ఓఆర్ఆర్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఇక్కడ వేస్తున్న చెత్తను తొలగించకపోవడంతో రోజురోజుకు పేరుకుపోతున్నది. ఇళ్లు, కంపెనీల నుంచి తొలగించిన వ్యర్థాలను ఇక్కడ పారవేస్తున్నారు. సర్వీస్‌రోడ్డు వెంట పలుచోట్ల కోళ్ల వ్యర్థాలు కూడా సంచుల్లో మూటకట్టి వదిలి వెళ్తున్నారు. దీంతో దుర్వాసన వస్తుందని స్థానికులు అంటున్నారు. సర్వీస్‌రోడ్డు నిర్వహణ, పరిశుభ్రతకు అధికారులు నిధులు ఖర్చు చేస్తున్నప్పటికి చెత్త డంపింగ్ సమస్యపై దృష్టి సారించడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఓఆర్ఆర్, మున్సిపల్ అధికారుల మధ్య సమన్వయ లోపం,విధి నిర్వహణలో నిర్లక్ష్య వైఖరితో చెత్తకు మోక్షం కల్గడం లేదు. ఈరోడ్డు మీదుగా వెళ్లే వాహనదారులు ఎక్కడి నుంచో చెత్తను తెచ్చి పోతుపోతూ ఇక్కడ వేసి అపరిశుభ్రతకు కారణమవుతున్నారు. అధికారులు స్పందించి సర్వీస్‌రోడ్డుపై చెత్తను తొలగించి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## హరితహారంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



హరితహారంలో మొక్కలు నాటుతున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర, ఆగస్టు5, ప్రభాతవార్త:** హరితహారంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులోని వెస్ట్ గాంధీనగర్ కాలనీలో 9వ విడత హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రతి మొక్కకు జాగ్రత్తగా పెంచాలన్నారు, ప్రతి మొక్కకు పాదులు చేయాలి, చుట్టూ గడ్డి తొలగించాలని ఏపుగా పెరిగే విదంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ రాజేంద్రకుమార్, మేనేజర్ చంద్రశేఖర్, డిఈ నాయకులు అన్నంరాజు శ్రీనివాస్‌గౌడ్, క్రిష్ణారెడ్డి, సురేష్, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### అనాధ శరణాలయానికి నిత్యావసర వస్తువుల పంపిణీ




అనాధ శరణాలయానికి నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్న 15వ వార్డు కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి, శ్రీ స్వామినారాయణ గురుకుల స్కూల్ యాజమాన్యం

**కీసర, ఆగస్టు5, ప్రభాతవార్త:** క్రైసిస్ రెస్క్యూ ఫౌండేషన్ సికింద్రాబాద్ పూజ్య వల్లభ దాస్ జీ ఆద్వర్యంలో హరివందన స్వామిజీ శ్రీ స్వామినారాయణ గురుకుల ఇంటర్నేషనల్ స్కూల్ అహ్మద్‌గూడ వారి శనివారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డుఈస్ట్ గాంధీనగర్ కాలనీలోని అనాధ శరణాలయముకు బియ్యం, రోజువారికి అవసరమైన మెటీరియల్ స్టేషనరీ సామిజిక బాధ్యతగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్దులకు ఇలాటంఇ సేవలు మరింతగా చేయాలని ప్రోత్సహించారు. రోజువారి సామాన్లు, మెటీరియల్ అందుకున్న తరువాత విద్యార్దులు చాలా సంతోషంగా ఉన్నారని అన్నారు. పార్టిసిపెంట్స్ మాట్లాడుతూ పేదలు, పెద్దలకు సహాయం చేయడం వంటి మరిన్ని విలువలు శ్రీ స్వామినారాయణ గురుకులంలో మాత్రమే బోధించబడతాయని అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొత్త సురేఖ భాస్కర్‌గౌడ్, స్కూల్ డైరెక్టర్ రామచంద్ర, కాలనీ అధ్యక్షులు క్రిష్ణారెడ్డి, సెక్రటరీ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పాలు బిడ్డకు శ్రేయస్కరం



తల్లి పాల గురించి అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర, ఆగస్టు5, ప్రభాతవార్త:** పుట్టిన బిడ్డకు తప్పనిసరిగా ముర్రు పాలు తాగించాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. శనివారం నాగారం అంగన్‌వాడీ 5 కేంద్రంలో తల్లిపాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తల్లి పాలల్లో పోషక విలువలు ఎక్కువగా ఉంటాయన్నారు. ముర్రు పాలలో కొలోస్ట్రాలు ఎక్కువగా ఉంటాయన్నారు. నేటి యువతులు తమ సౌందర్యం దెబ్బతింటుందన్న భానవతో తల్లి పాలు ఇవ్వక పోవటం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్‌యాదవ్, కౌన్సిలర్లు కొమిరెల్లి అనిత సుధాకర్‌రెడ్డి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అంజమ్మ, హెల్త్ డాక్టర్ కుమార్, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



గ్రామ పంచాయతీ కార్మికులతో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కొంపల్లి మోహన్‌రెడ్డి

**కీసర, ఆగస్టు5, ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కొంపల్లి మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులకు సంఘీభావం తెలిపారు. జిల్లా బిజెవైఎం ఉపాధ్యక్షులు నల్ల వెంకట్‌రెడ్డి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన భోజనాలను కార్మికులకు వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం మొండి వైఖరిని ఖండించి వారి న్యాయపరమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికుల కుటుంబాలు రోడ్డున పడకుండా చూడాలని అన్నారు. లేకపోతే బిజెపి పార్టీ అద్వర్యంలో తీవ్ర పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోగారం ఎంపిటిసి సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు మెట్టు క్రిష్ణయాదవ్, శ్రీనివాస్, మెట్టు మహేందర్, దుర్గం వేణుగోపాల్, నల్ల నారాయణరెడ్డి, ఆంజనేయులు, మల్యాల పెద్దులు, రాములు చారీ, సాయినాథ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు రోడ్‌షోలో కార్యకర్తలపై దాడి హేయమైన చర్య

**కొడంగల్ రూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చిత్తూర్ జిల్లా పుంగనూర్ పట్టణ శివారులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన రోడ్‌షోలో వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు టీడీపీ నాయకులు, కార్యకర్తలపై దాడి చేయడం హేయమైన చర్య అని టీడీపీ వికారాబాద్ జిల్లా ప్రచార కార్యదర్శి టి.శేఖర్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఓటమి భయంతోనే ఇలాంటి దాడులకు దిగుతున్నారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని, చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో టీడీపీ నాయకులు మోహన్, శాంతికుమార్, మైమూద్, సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కడ్తాల్ ఎన్ఎస్‌యుఐ నాయకుల అరెస్టు

**కడ్తాల్, ఆగస్టు 5 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 29,30న నిర్వహించే గ్రూప్2 పరీక్షలను వాయిదా వేయాలని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ ఆదేశాల మేరకు శనివారం అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో మండల కేంద్రంలో తెల్లవారుజామున ఎన్ఎస్‌యుఐ విద్యార్థులను వారి ఇంటి దగ్గర ఎస్సై హరిశంకర్‌గౌడ్ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూ మండల అధ్యక్షుడు శాబుద్దిన్ మాట్లాడుతూ ఉదయమే అరెస్టు చేయడం దారుణమని, అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈనెల ఆగస్టు 1వ తేదీ నుండి 23 వరకు గురుకుల బోర్డు పరీక్షలు, ఆగస్టు 8వ తేదీ అర్బన్ డెవలప్‌మెంట్ ఏఓ పరీక్షలు, ఆగస్టు 29,30న గ్రూప్ 2 పరీక్ష నిర్వహిస్తున్న నేపథ్యంలో ఒకే నెలలో ఇన్ని పరీక్షలు రాయడం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. అదేవిధంగా పేపర్ లీకేజ్ వల్ల మూడు నెలల సమయం వృధా అయిందని విద్యార్థులు బాధపడుతున్నారని అన్నారు. దీనివల్ల మానసికంగా విద్యార్థి నిరుద్యోగులందరు చదవలేకపోయారని, అందుకే ఈ అంశాలను దృష్టిలో పెట్టుకుని గ్రూప్ 2 పరీక్షను నవంబర్‌లో నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రూప్ 2 సిలబస్, గురుకుల సిలబస్ వేరు వేరు కావున వెంటనే రెండు నెలల గడువుతో మరో తేదీని ప్రకటించాలని డిమాండ్ చేశారు.




కడ్తాల్ పోలీస్ స్టేషన్‌లో ఎన్ఎస్‌యుఐ నాయకులను అరెస్టు చేసిన దృశ్యం

లేని ఎడల విద్యార్థి నిరుద్యోగులతో కలిసి మరో ఉద్యమాన్ని చేపట్టి ఈ రోజు కాకపోయినా మరోరోజు అసెంబ్లీ ముట్టడి చేపడుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా నాయకులు క్యామ రాజేష్, ఎర్రోళ్ల శ్రీకాంత్, దర్శన్ ఫైల్వాన్, మనదీప్, పవన్, వంశి పాల్గొన్నారు.

# క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే ఉజ్వల భవిష్యత్



ఏయూలో జరిగిన ఒరియెంటేషన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏయూ-ఆర్‌బిఎస్ చైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి

**ఘట్‌కేసర్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యతను పెంపొందించుకోవాలని ఆర్‌బిఎస్-అనురాగ్ గ్రూపు చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో శనివారం నిర్వహించిన మొదటి సంవత్సరం విద్యార్థుల ఒరియెంటేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రెండురోజుల ఒరియెంటేషన్‌లో భాగంగా మొదటి రోజు బిటెక్ సీఎస్ఈ, ఐటీ విభాగాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈసందర్భగా ఏయూలో అందిస్తున్న విద్యాభోధన, మౌళిక సదుపాయాలు, ఉద్యోగాల కల్పనపై ఆయా విభాగాధిపతులు తెలియజేశారు. విద్యార్థులు తమ భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవాల్సిన భాధ్యత, తల్లిదండ్రులు ఇవ్వాల్సిన తోడ్పాటుపై రాజేశ్వర్‌రెడ్డి ప్రసంగించారు. 4 సంవత్సరాల పాటు విద్యార్థులు క్రమశిక్షణతో కళాశాలకు రెగ్యులర్‌గా హాజరుకావాలని, నేర్చుకున్న అంశాలపై విశ్లేషణ చేసుకోవాలని టెక్నాలజీతో పరుగెత్తి నైపుణ్యతను సాధించాలని సూచించారు. ప్రముఖ ఎంఎన్‌సీలలో ఉద్యోగాలు వస్తాయని నిష్ణాతులైన అధ్యాపకబృందంతో విద్యార్థులకు నాణ్యమైన భోధన సాగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఏయూ ఛాన్సలర్ ప్రొఫెసర్ యుబి.దేశాయ్, ఉపకులపతి ప్రొఫెసర్ ఎస్.రాంచంద్రం, రిజిస్ట్రార్ డాక్టర్ బాలాజీ ఉట్ల, సీఈఓ నీలిమ, అకాడమిక్, ప్లానింగ్ డీన్ కె.సుధీర్‌రెడ్డి, ఎగ్జామ్స్ డీన్ ఎం.ముత్తారెడ్డి, ఇంజనీరింగ్ డీన్ వి.విజయకుమార్, విద్యార్థి వ్యవహారాల డీన్ వి.శ్రీనివాసరావు, అడ్మిషన్స్ డీన్ మహిపతి శ్రీనివాస్‌రావు, శిక్షణ, ప్లేస్‌మెంట్ అధికారి కె.మమత, విభాగాధిపతులు జి.విష్ణుమూర్తి, శ్రీనివాస్‌చలపతి, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త చెన్నకేశ్ మల్లేశ, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జంటహత్యల కేసులో నిందితుడికి జీవితఖైదు

### -భార్య, కొడుకును హత్య చేసిన వ్యక్తికి శిక్ష ఖరారు

**ఘట్‌కేసర్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** భార్య, 4 నెలల కుమారుడిని హత్య చేసి పెట్రోల్‌పోసి దహనం చేసిన నిందితునికి న్యాయస్థానం జీవితఖైదు విధించింది. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో క్రైమ్ నెం.63/2019 కు సంబంధించి 4 సంవత్సరాల క్రితం జరిగిన జంటహత్యల కేసులో ఎల్‌బినగర్ 7వ అదనపు జిల్లా న్యాయస్థానం-ఎస్‌సీ/ఎస్‌టీ (పీఓఏ) కోర్టు శుక్రవారం తుది తీర్పు వెలువరించింది. ఈకేసులో నిందితుడు మాచర్ల రమేశ్ (27)కు కోర్టు జీవితఖైదు శిక్షతో పాటు రూ.6 వేలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చింది. ఘట్‌కేసర్ సీఐ మహేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. జనగాం జిల్లా పాలకుర్తి మండలం గుదూరు గ్రామానికి చెందిన మాచర్ల రమేశ్ వికారాబాద్‌లోని సోలార్ కంపెనీలో సైట్ ఇంజనీర్‌గా పనిచేసేవాడు. 9 ఫిబ్రవరి 2019 లో జరిగిన కుటుంబ తగాదాల నేపథ్యంతో రమేశ్ తన రెండో భార్య మాచర్ల సుశ్రుత (26), 4 నెలల బాబును ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని జాతీయరహదారి పక్కన అంకుషాపూర్ హెచ్‌పిసిఎల్ పక్కన ఉన్న ప్రభాకర్ ఎన్‌క్లేవ్ వెంచర్‌లోపల కొండాపూర్ రెవెన్యూ పరిధిలోని నిర్మానుష ప్రాంతానికి తీసుకువెళ్లి గొంతునులిమి చంపి పెట్రోల్ పోసి రెండు మృతదేహాలను దహనం చేశాడు. ఈసంఘటన అప్పట్లో స్థానికంగా సంచలనం రేపింది. మృతురాలి తల్లిద ండ్రుల ఫిర్యాదుతో అప్పటి ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ పి.రఘువీర్‌రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. హతురాలు భర్త రమేశ్ (ఎ1)తో పాటు ఆమెపై వేధింపులకు పాల్పడిన మామ రాజయ్య (ఎ2), అత్త రాజేశ్వరి (ఎ3), పులయ్య (ఎ4)లపై కేసు నమోదు చేసి విచారణ జరిపారు. ఘట్‌కేసర్ గిర్దావర్ వెంకటేశం కొండాపూర్ పరిధిలో జరిగిన ఈదారుణంపై శవపంచనామా చేసి పోలీసులకు నివేదించారు. గతంలో మల్కాజ్‌గిరి ఏసీపీలుగా పనిచేసిన సందీప్, శ్యామ్‌ప్రసాద్‌రావు, కుశాయిగూడ ఏసీపి శివకుమార్‌లు హత్యకు సంబంధించిన ఆధారాలు సేకరించి కోర్టుకు సమర్పించి చార్జ్‌షీట్ ధాఖలు చేశారు.

ఈకేసులో శుక్రవారం మల్కాజ్‌గిరి ఏసీపీ నరేశ్‌రెడ్డి, ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎం.మహేందర్‌రెడ్డి, సీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, శివకుమార్, హెచ్‌జీఓ రామకోటిలు కోర్టుకు హజరయ్యారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎ.చంద్రశేఖర్ కోర్టులో నిందితునికి వ్యతిరేకంగా వాదనలు జరిపి శిక్ష పడేలా చర్యలు తీసుకున్నారు. హంతకుడికి జీవితఖైదు శిక్ష పడటానికి కృషి చేసిన పోలీసు, న్యాయాధికారులను రాచకొండ సీపీ డిఎస్.చౌహాన్, మల్కాజ్‌గిరి డీసీపీ జానకీలు అభినందించారు.

## మైనార్టీ బాలుర గురుకులంలో ఇంటర్మీడియట్ అడ్మిషన్ల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**నారాయణఖేడ్, ఆగస్టు 5 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ పట్టణంలోని మైనార్టీ గురుకుల ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చదువుకునేం దుకు విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సి పాల్ ఎం.ఎ. ఖాదర్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మైనార్టీ గురుకుల కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం సీఈసీ, ఎంఈసీ కోర్సులు ఉన్నాయని అన్నారు. ఈ ప్రాంతంలోని విద్యా ర్థులు కళాశాలలో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ నెల 14వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. మిగతా వివరాలకు ఖేడ్ బాలుర మైనార్టీ కళాశాలలో సంప్రదించాలని ఆయన కోరారు. మిగతా వివరాలకు సెల్‌నెం. 9440054943, 986625327 7 నెంబర్లకు సంప్రదించాలని ఆయన అన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ శ్రేణులు

**జహీరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** మండలంలోని గుడ్‌పల్లి, న్యాల్‌కల్ మండలంలోని ఇబ్రహింపూర్ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు శనివారం బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు బిఆర్ఎస్ నేత వై నరోత్తం పేర్కొన్నారు. గుడ్‌పల్లి పంచాయితీ ఉప సర్పంచ్ సిద్దురెడ్డి, ఇబ్రహింపూర్ గ్రామ ఉప సర్పంచ్ నాగమ్మ తనయుడు మార్తాండ్ దిగం బర్‌లు తమ అనుచరులతో కారెక్కగా పార్టీ ఖండువాలు కప్పి స్వాగతం పలికామన్నారు.

## 8న చెరుకు రైతుల రౌండ్ టేబుల్ సమావేశం

**జహీరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** ఈ నెల 8వ తారీఖున చెరుకు రైతుల రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు రైతు నాయకులు మొగుడంపల్లి ఆశప్ప ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొత్తూర్(బి)లోని ట్రైడెంట్ చక్కర కర్మాగార యాజమాన్య నిర్లక్ష్య, ఆహంకార దోరణితో రైతు లు, కర్మాగారం కార్మికులు పడరాని పాట్లు పడుతున్నారని, సమ స్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు. జహీరాబాద్ డివిజన్ పరిధిలోని ఆయా మండలా ల్లోని గ్రామాల నుంచి రైతులు, పరిశ్రమ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆశప్ప సూచించారు.

## ఓటును నమోదు చేసుకోవాలి: పులిమామిడి రాజు

**సదాశివపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త:** ఈ నెల 7వ తారీఖున పట్టణం లోని ఉషా కిరణ్ యూత్ మండపంలో రెవిన్యూ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమంలో మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు ప్రజలు 18 సంవత్సరాల వయసు నిండిన వారు ఓటు హక్కు కోసం నమోదు చేసు కోవాలని బిఆర్ఎస్ రాష్ట్ర నేత, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్కక్షులు పులిమామిడి రాజు పిలుపు నిచ్చారు. పెళ్లయి పుట్టింటి నుంచి అత్తారింటికి వచ్చిన వారు తమ ఓటరు కార్డులో అడ్రస్‌ను మార్చుకోవాలన్నారు. అర్హులైన వారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పులిమమిడి రాజు సూచించారు.

## మండల కెవిపిఎస్ నూతన కమిటీ నియామకం

### -అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా సంగయ్య, అరుణ్

**మనూర్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** కెవిపిఎస్ ముఖ్య నాయకుల సమా వేశాన్ని శనివారం మండల కేంద్రమైన మనూర్‌లో నిర్వహించారు. పాత కమిటిని రద్దు చేసి నూతన కమిటిని జిల్లా ఉపాధ్యక్షులు కోటారి నర్సింలు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటి అధ్యక్షులుగా యన్ సంగయ్య, మండల ప్రధాన కార్యదర్శిగా అతిమేల అరుణ్‌లను ఎన్నుకున్నట్లు నర్సింలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంగయ్య, అరుణ్‌లు మాట్లాడుతూ మండలంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం చేస్తామ న్నారు.

## నేడు మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**పాపన్నపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త:** ఈ నెల 6వ తారీఖున మండలం లోని ఆయా గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ నరసింహులు పేర్కొన్నారు. ఉదయం 11 గంటల నుంచి సాయం త్రం 4 గంటల వరకు సరఫరా ఉండదన్నారు. మిన్పూర్ 132 కెవి సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు, అందుకు ప్రజలు విద్యుత్ అధికారులకు సహకరించాలని ఏఈ నరసిం హులు సూచించారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్‌డిఓ

**చౌటకూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను శనివారం ఆర్‌డిఓ పరిశీలించారు. మండలంలోని పోసానిపెల్లి, బొమ్మారెడ్డి గూడెం, ఉప్పరు గూడెం, బద్రీ గూడెం, శేరి రామిరెడ్డి గిద్ద, సుల్తాన్‌పూర్, కోర్పోల్, తడ్డన్‌పల్లి, గంగోజిపేటలోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ రెవిన్యూ అధికారులతో కలిసి ఆర్‌డిఓ పరిశీలించి తగు సూచనలు సలహాలు అందచేశారు.

## మాటలతో గణిత బోధన : ఎంఈఓ

**పుల్కల్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** మాటలతో గణితంను బోధించవచ్చని ఎంఈఓ డి అంజయ్య అన్నారు. శనివారం ఉమ్మడి పుల్కల్ మండలం లోని పుల్కల్, చౌటకూరు మండలాలకు చెందిన ఉపాధ్యాయులకు మం డలంలోని శివపేంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొలి మెట్టు కార్యక్రమంలో భాగంగా గణితంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. గణిత శిక్షణ తరగతులకు 54 మంది ఉపాధ్యాయులు హాజరయి నట్లు పేర్కొన్నారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, ప్రభాకర్, రవికుమార్, ఆర్‌పిలు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన నరోత్తం

**ఝరాసంగం, ఆగస్టు 5, ప్రభాతవార్త:** మండలంలోని కుప్పానగర్ గ్రామానికి చెందిన మర్పల్లి నాగన్న(30) విద్యుత్ షాక్‌తో మృతి చెందినట్లు తెలుసుకున్న బిఆర్ఎస్ నేత వై నరోత్తం శనివారం గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరా మర్శించారు. మృతుడి భార్య లక్ష్మిని ఓదార్చి ధైర్యంగా ఉండాలని, పార్టీ అండగా ఉంటుందని భరోస్తా కల్పిస్తూ 10వేల రూపాయలను అందించారు. రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు సుభాష్‌రావు, మాజీ సర్పంచ్ శంకర్, జి నర్సింలు, శ్రీకాంత్, గ్రామస్థులు కేశన్న, సంగమేశ్వర్, జనార్ధన్, యాదగిరి, పాండు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో వ్యవసాయ సామాగ్రి చోరీ

**మనూర్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మనూర్‌లో వ్యవసాయ పొలాల వద్ద నుంచి రెండు ట్రాన్స్‌ఫార్మర్‌లను గుర్తు తెలియని దుండగులు దోచుకుపోయారు. శుక్రవారం రాత్రి గ్రామ శివారులో ఒకటి, ఎల్గోయి గ్రామ శివారులో మరో ట్రాన్స్‌ఫార్మర్‌లను దుండగులు తస్కరించుకుపోయారు. పంటల సాగుకు సాగు నీరు అందించేందుకు ఏర్పాటు చేసుకున్న ట్రాన్స్‌ఫార్మర్‌లను ఎత్తుకు పోవడంతో పంటలకు సాగు నీరు అందించలేకపోతామని, ఫలితంగా పంటలు ఎండుకుపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఎన్కెపల్లిలో తల్లిపాల వారోత్సవం

**పాపన్నపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త:** మండలంలోని ఎన్కెపల్లి గ్రామంలో శనివారం తల్లిపాల వారోత్సవాన్ని జరుపుకున్నారు. గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గర్బిణీలు, బాలింతలు పాల్గొనగా ఐసిడిఎస్ పాపన్నపేట సెక్టార్ సూపర్‌వైజర్ మంజుల మాట్లాడుతూ తల్లిపాలతో బిడ్డకు ఆరోగ్యం అందుతుందన్నారు. పుట్టిన వెంటనే విధిగా తల్లి బిడ్డకు తన పాలను తాగించాలని, ఫలితంగా బిడ్డ ఎదుగుదల సక్రమంగా కొనసాగుతుందన్నారు.

## పలు భాషాలలో అందుబాటులోకి రానుంది

**శామిర్ ఆగస్టు5, ప్రభాతవార్త :** మార్వెల్ స్టూడియోస్ ప్రియమైన ఫ్రాంఛైజీ గార్డియన్స్ ఆఫ్ ది గెలాక్సీ ముగింపును డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ ప్రసారం చేస్తున్న నేపథ్యంలో జేమ్స్ గన్ రచించి దర్శకత్వం వహించిన చివరి భాగం గార్డియన్స్ ఆఫ్ ది గెలాక్సీ వాల్యూమ్ -3, గార్డియన్స్ తమ చివరి నక్షత్ర మండలాల మధ్యన చేసే ప్రయాణాన్ని చూస్తారని పలువురు నటినటులు అదే పాత్రలే ఉంటారని ఈ చిత్రం ఆగస్టు 2 నుండి డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ప్రత్యేకంగా తెలుగుతో పలు భాషాలలో అందుబాటులోకి వచ్చినట్లు వెల్లడించింది.

## పోలీస్ అకాడమిలో హరితహారం



హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటిన ఐపిఎస్ తరుణ్ జోష్ తదితరులు

**మేడ్చల్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలోని కండ్లకోయ గ్రామంలో గల పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐపిఎస్ తరుణ్ జోష్, మున్సిపల్ కమిషనర్ రాములు, ఏసిపి జగన్ తదితరులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం



మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సాధారణ సమావేశం

**మేడ్చల్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో అభివృద్ధి పనుల నిమిత్తం మున్సిపల్ చైర్మన్ దీపికా నర్సింహారెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం శనివారం నిర్వహించారు. మున్సిపాలిటి పరిధిలోని 23 వార్డులల్లో జరిగే అభివృద్ధి పనుల కోసం ఏర్పాటు చేసిన ఈ సాదారణ సమావేశంలో 33 ఎజెండా అంశాలకు సంబందించి రూ 12.54 కోట్ల నిధుల పనులకు కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ నిధులతో మేడ్చల్ మున్సిపాలిటి మరింత అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చే వీలవుతుందని చైర్మన్ దీపికా నర్సింహరెడ్డి అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైరనమన్ రమేష్, కమిషనర్ త్రిల్లేశ్వర్ రావు, 20 మంది మున్సిపల్ కౌన్సిలర్లు, ముగ్గురు కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు. .

### మాజీ ఎమ్మెల్యేను కలిసిన దుద్యాల్ కాంగ్రెస్ నాయకులు



మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డిని కలిసిన నాయకులు.

**బొంరాస్‌పేట్, ఆగస్టు5, ప్రభాతవార్త :** కొడంగల్ మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డిని దుద్యాల్ మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువ పూలదండతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు వెంకటయ్య, సర్పంచ్‌లు అనంతయ్య, ఖాజా, సింగర్ నర్సింహ తదితరులు పాల్గోన్నారు.

## వీవీలకు జేసీఎస్ఎస్ ద్వారా వేతనాలు అందజేత



జడ్పీబాలికల ఉన్నత పాఠశాలలో విద్యావాలీంటర్లకు వేతనాలు అందజేస్తున్న అంజనేయులు, శశిధరణ్, గోపాల్, రవీందర్

**ఘట్‌కేసర్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఇద్దరు విద్యావాలీంటర్లకు జేసీఎస్ఎస్ సభ్యులు వేతనాలు అందజేశారు. పాఠశాలలో 6, 7, 8 తరగతులకు హింది, తెలుగు టీచర్ల కొరత ఉండటంతో ప్రధానోపాధ్యాయురాలు అనిత ఇద్దరు విద్యావాలీంటర్లను నియమించుకొని విద్యార్థినులకు విద్యాబోధన చేస్తున్నారు. వీవీలకు ప్రతినెలా వేతనాలు అందించాలని ఆమె మాజీ సర్పంచ్-జనచైతన్య సేవా సమితి వ్యవస్థాపకులు అబ్బసాని యాదగిరియాదవ్‌ను కోరగా ఆయన సానుకూలంగా స్పందించి జేసీఎస్ఎస్ సభ్యుల ద్వారా వీవీలు జువేదభేగం, సౌందర్య జ్యోతిలకు వేతనాలు అందిస్తున్నారు. ఒక్క వీవీకి నెలకు రూ.7 వేల చొప్పున ఇద్దరికి గత సంవత్సర కాలంగా వేతనాలు ఇస్తున్నారు. ఈమేరకు శనివారం రెండు నెలల వేతనం ఒక్కో వీవీకి రూ.14 వేల చొప్పున ఇద్దరు వీవీలకు జూన్, జూలై నెలలకు సంబంధించిన రూ.28 వేలను ఈడబ్ల్యుఎస్‌కాలనీ అధ్యక్షులు కేశవపట్నం అంజనేయులు, కార్యదర్శి శశిధరణ్, దంతూరి గోపాల్‌గౌడ్, గోరకంటి రవీందర్‌లు వేతనాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అనిత, జేసీఎస్ఎస్ ప్రధానకార్యదర్శి సార శ్రీనివాస్‌గౌడ్, టీచర్లు పాల్గొన్నారు.

## మంత్రి మల్లారెడ్డి సహకారంతో సీసీ రోడ్ల నిర్మాణం



బాలాజీనగర్‌లో సిసి రోడ్డు పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, కమిషనర్ సాబేర్‌అలీ

**ఘట్‌కేసర్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి సహకారంతో మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 16వ వార్డు బాలాజీనగర్‌లో జరుగుతున్న సిమెంట్‌రోడ్డు నిర్మాణ పనులను శనివారం కమీషనర్ ఎండి.సాబేర్‌అలీతో కలిసి పరిశీలించారు. మంత్రి మల్లారెడ్డి ఎస్‌డిఎఫ్ ద్వారా మంజూరు చేసిన నిధులతో ప్రతివార్డులో రూ.10 లక్షలతో సిసి రోడ్లు వేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో ప్రజలకు అవసరమైన చోట్ల భూగర్భ డ్రైనేజీ, సిసి, బీటీ రోడ్లు ఏర్పాటు చేయించి సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తున్నామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో వర్క్‌ఇన్‌స్పెక్టర్ సన్నీ, నాయకులు కుతుబుద్దిన్, అస్లాం, భూపతి గౌడ్, వెంకటేశ్వర్లు, బాలరాజ్, శ్రీనివాస్, ఫయిమ్, విజయ్, ఆర్‌అండ్‌బి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆగిఉన్న లారీని ఢీకొన్న ద్విచక్రవాహనం

### -తండ్రి కొడుకులకు తీవ్రగాయాలు పరిస్థితి విషమం
### -భార్యకు సల్ప గాయాలు

**బొంరాస్‌పేట్, ఆగస్టు5, ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల పరిధిలోని కోత్తూర్ నర్సరీ సమీపంలో హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఎస్ఐ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం కోత్తూర్ నర్సరీ దగ్గర రోడ్డు పక్కన మూడు రోజులుగా ఆగి ఉన్న లారీని వెనకనుండి ద్విచక్రవాహనం ఢీకొనడంతో ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న కోత్తూర్ గ్రామానికి చెందిన పిరగోని పకిరప్ప వయస్సు(30), కుమారుడు అనిల్ వయస్సు(10)తండ్రి కొడుకులకు తీవ్రగాయాలు కావడం జరిగిందన్నారు. వారి పరిస్థితి విషమంగా ఉండడంతో కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రి నుండి పోలీస్‌లు మేరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. భార్య పద్మమ్మ వయస్సు(27)కు స్వల్పగాయాలు కావడం జరిగిందని అయన తెలిపారు. కోత్తూర్ నుండి అంగడిరైచూర్‌కు ఒక శుభకార్యం నిమిత్తం వెళ్తున్న సమయంలో ఈ సంఘటన చోటుచేకుందని, ఈ సంఘటనపై కేసు నమోదు చేయడం జరిగిదని ఎస్ఐ శంకర్ తెలిపారు.

## మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ని కలిసిన మండల గౌడ సంఘం నాయకులు



మంత్రి శ్రీనివాస్ గౌడ్ పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

**తలకొండపల్లి ఆగస్టు5,ప్రభాతవార్త :**
రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను తలకొండపల్లి మండల గౌడ సంఘం నాయకులు కలిశారు.మండల పరిధిలోని దేవుని పడకల్ గ్రామానికి చెందిన రావి చెట్టు అంజయ్య గౌడ్ కుమార్తెకు ఎస్సై ఉద్యోగం వచ్చిన సందర్భంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు.మంత్రిని కలిసిన వారిలో ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్,అంజయ్య గౌడ్,మండల సంఘం అధ్యక్షుడు బాల కుమార్ గౌడ్,కృష్ణ గౌడ్,స్వామిగౌడ్,విష్ణు గౌడ్, గోవర్ధన్ గౌడ్,యాదయ్య గౌడ్,శ్రీనివాస్ గౌడ్,అశోక్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## ఆరోగ్య పరిరక్షణపై అవగాహన పెంచుకోవాలి
### -చేవెళ్ల ఎంపి రంజిత్ రెడ్డి



శంకర్‌పల్లి మండలంలోని పరివేద గ్రామంలో ఆరోగ్య రథాన్ని ప్రారంభించిన పార్లమెంటు సభ్యుడు డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి

**శంకర్‌పల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త:**
ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు రాబోయో రోగాలపై అవగాహన కలిగి ఉండాలని చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి అన్నారు. శంకర్‌పల్లి మండలంలోని పరివేద గ్రామంలో చేవెళ్ల ఆరోగ్య రథాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో తన సొంత డబ్బులతో ఆరోగ్య రథం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ ఆరోగ్య రథం బస్సును గ్రామీణ ప్రాంతాలలలో ఉన్న ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు. తమ బస్సు రథంలో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మందులు ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. కంటి సమస్యలు ఉన్న ప్రజలు తమను సంప్రదిస్తే ఉచితంగా వారికి కంటి పరీక్షలు చేయిస్తామని, అన్ని పరీక్షలు తామే భరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో శంకర్‌పల్లి మున్సిపల్ ఛైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్‌కుమార్, జడ్పీటిసి చేకూర్త గోవిందమ్మ గోపాల్‌రెడ్డి, శంకర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మారేపల్లి పాపారావు, సిఎసిఎస్ ఛైర్మన్ బద్దం శశిధర్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు చంద్రమౌళి, గండేటి శ్రీనాథ్‌గౌడ్, పరవేద సర్పంచ్ అనిత, సురేందర్‌గౌడ్, ఎంపిటిసి వెంకట్‌రెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, నాయకులు ప్రవీణ్‌కుమార్, సురేందర్ గౌడ్, సంజీవరెడ్డి, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## లైయన్స్ సేవలు ఆనందాన్ని ఇస్తాయి : అంజయ్య



జిల్లా లైన్ గవర్నర్‌నుడి అవార్డు అందుకుంటున్న లైయన్స్ అంజయ్య

**కందుకూరు, అగస్టు 5, ప్రభాతవార్త:**
320 ఎ జిల్లా పరిధిలో 2022-23 సంవత్సరం లైయన్ క్లబ్స్ కార్యక్రమాలలో ఉత్తమ సేవలు అందించిన రీజియన్ చేర్మెన్ టి అంజయ్యకు ఉత్తమ రీజియన్ చేర్మెన్ అవార్డును లైన్ జిల్లా గవర్నర్ రఘు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ... లైన్స్ క్లబ్ ద్వారా సేవచేసుకునే బాగ్యం లబించడం అనందంగా ఉన్నదన్నారు. లైన్స్ క్లబ్ ద్వారా ప్రజారోగ్యం, ఇతర సేవాకార్య క్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. కందుకూరు లైన్స్ క్లబ్ ద్వారా సభ్యునిగా ఈ ప్రయానం ప్రారంబమైందని నేడు రీజియన్ చేర్మెన్‌గా కొనసాగడం జరుగుతుందన్నారు. ఈ సేంలను కొనసాగించడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో లైన్‌సభ్యులు హరినారాయణ, కోటేశ్వర్‌రావు, డా మహేందర్‌కుమార్‌రెడ్డి, రాంరెడ్డి, కె సత్యనారాయణ, మురళీ మనోహర్ బిఅర్ రాంరెడ్డి, చెన్నకేశవరెడ్డి, అమరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

**తలకొండపల్లి ఆగస్టు5,ప్రభాతవార్త :**
2018లో ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేసిన సిఎం కెసిఆర్‌కు తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ బిఆర్ఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షుడు లక్నముని మల్లేష్ మాట్లాడుతూ....రాష్ట్రంలోని రైతులకు సిఎం కెసిఆర్ పెద్దపీట వేస్తున్నారని దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో రైతులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కాలూరి మల్లేష్,పాక్స్ డైరెక్టర్ మావిలపల్లి వెంకట్ రెడ్డి,రైతు గ్రామ కమిటీ అధ్యక్షుడు గుమ్మకొండ మల్ రెడ్డి,కృష్ణయ్య,వార్డు మెంబర్లు శ్రీను, భీష్మ చారి,బుజయ్య,బిఆర్ఎస్ నాయకులు శ్రీధర్ రెడ్డి,మాధవ రెడ్డి,అజ్జు ,వెంకటయ్య,మల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

**గట్టుఇప్పలపల్లిలో :** రైతులకు రుణమాఫీ చేయడంతో మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లిలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయమ్మ వెంకటయ్య,బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి,రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ సొప్పరి శ్రీనివాస్,సింగల్ విండో డైరెక్టర్ కోలా శిరీష కృష్ణయ్య,కానుగుల జంగయ్య, రేణురెడ్డి, రాజేందర్, మచందర్,పురుషోత్తం,దుబ్బ అంజి,సత్యనారాయణ ,లక్ష్మయ్య ,చంద్రయ్య, అహ్మద్,ఎల్లయ్య,మహేందర్,శివారెడ్డి,వెంకటేష్, ధానెల్, తదితరులు పాల్గొన్నారు.



సిఎం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

# జైపాల్‌యాదవ్ హయాంలో అభివృద్ధి పథంలో ఆమనగల్లు
### -అధ్యక్షుడు పోతుగంటి అర్జున్‌రావు

**ఆమనగల్లు, ఆగస్టు5, ప్రభాతవార్త:**
ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆమనగల్లును అన్ని విధాల అభివృద్ధి పరుస్తూ కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ ముందుకు సాగుతున్నారని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతుగంటి అర్జున్‌రావు అన్నారు. నియోజకవర్గంలో ప్రధాన మండలమైన ఆమనగల్లును పూర్వ సమితీ ప్రభను తీసుకువచ్చి నాల్గు మండలాలకు ప్రధానమైన కేంద్రంగా తీర్చిదిద్దుతున్నారని ఆయన కొనియాడారు. ఆమనగల్లు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం జడ్పీటీసీ అనురాధపత్యానాయక్, వైస్‌ఎంపీపీ జక్కు అనంతరెడ్డిలతో కలిసి స్థానిక విలేకరులతో మాట్లాడారు. గత నాల్గున్నర కాలంలో ఆమనగల్లు మండల కేంద్రానికి కావాలసిన అనేక మౌలిక వసతులు, ప్రభుత్వ సదుపాయాలను కల్పించేందుకు ఎమ్మెల్యే అహర్నిశలు కృషి చేస్తూ విజయం సాధిస్తున్నారన్నారు. దీర్ఘకాలిక సమస్యలతో సతమతమవుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల సొంత భవనం సాధించడంలో ఎమ్మెల్యే కృషి ఎనలేనిదన్నారు. ఉన్నత చదవులను పేద విద్యార్థుల దరికి చేర్చాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం వద్ద తమ పలుకుబడిని ప్రదర్శించి డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలను సాధించారని కొనియాడారు. అంతేకాకుండా ప్రభుత్వ ఆసుపత్రి స్థాయి పెంపు, వ్యవసాయ డివిజన్ కార్యాలయం ఏర్పాటు, ఏసీపీ కార్యాలయం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఫార్మాసిటీని దృష్టిలో పెట్టుకుని జైపాల్‌యాదవ్ మెట్రోరైలు ఏర్పాటు ఆవశ్యకతను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారని,అందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ మెట్రోరైలు ప్రతిపాదనలు కడ్తాల, ఆమనగల్లు వరకు పొడిగిస్తూ ప్రతిపాదనలు తయారు చేయాలని ప్రభుత్వ అధికారులను ఆదేశించడం గర్వించదగినదని అర్జున్‌రావు తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గం నాగర్‌కర్నూల్, రంగారెడ్డి జిల్లాలలో ఉండడంతో పాలనలో కొన్ని సమస్యలు ఎదురౌతుండడం గుర్తించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కడ్తాల, తలకొండపల్లి, కడ్తాల మండలాలతోపాటు మాడ్గుల మండలానికి సౌకర్యవంతంగా ఉండేలా ఆమనగల్లు మండల కేంద్రంలో డివిజన్ కార్యాలయాలు ఏర్పాటుకు కృషి చేస్తున్నాడన్నారు. అందుకనుగుణంగానే నేడు ఆమనగల్లుకు పలు డివిజన్ కార్యాలయాలను ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఆయన వివరించారు. ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ఆమనగల్లు మండల కేంద్రానికి పూర్వవైభవం తీసుకువస్తామని అర్జున్‌రావు తెలిపారు. విలేకరుల సమావేశంలో ఎంపిటీసీ సరితపంతునాయక్, మండల ప్రధాన కార్యదర్శి శంకర్, ఉపాధ్యక్షుడు పరమేశ్, మార్కెట్ కమిటీ సురమళ్ళ సుభాష్, రైతుసంఘం జిల్లా నాయకుడు రూపం వెంకట్‌రెడ్డి, వెంకటయ్య, జంగయ్య, విజేందర్, వెంకటయ్య, కుమార్, నరేందర్, బాల్‌రాజ్, మధు తదితరులు ఉన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షుడు పొనుగోటి అర్జున్‌రావు

# ఫార్మా భూసేకరణపై హైకోర్టు ఇచ్చిన తీర్పు రైతుల విజయం
### -డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహ్మారెడ్డి

**కందుకూరు, అగస్టు 5, ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రభుత్వం హైద్రాబాద్ ఫార్మా సిటి భూసేకరణ కార్యక్రమం నియమబద్ధంగా జరుగలేదని రైతుల అందోళన సమంజసమే నని హైకోర్టు తీర్పు కేసిఅర్ ప్రభుత్వాని కి చెప్ప పెట్టులాంటిదని ఇది రైతు విజయమని జిల్లా కాంగ్రేస్ అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి అన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటు పేరుతో భూసేకరణలు చేస్తు పెద్ద ఎత్తున రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేస్తుందన్నారు. పేదవాడినుండి తక్కువ దరలకు భూలులను తీసుకుని అధిక దరలకు కార్పోరేట్ సంస్థలకు కట్ట బెడుతుందన్నారు. కాంగ్రేస్ పార్టీ పేదవాడికి భూములు పంపినీ చేస్తే కేసిఅర్ నాయకత్వంలోని బిఅర్ఎస్ పార్టీ ప్రభుత్వం పేదలనుండి భూముల ను బలవంతంగా తీసుకుంటుందన్నారు. ఎన్నికల సమయంలో ధళితున్ని ముఖ్య మంత్రిని చేస్తానని ప్రతి దళిత కుటుంబానికి మూడు ఎకరాల భూమిని అభివృద్ధి చేసి ఇస్తామని హమీ ఇచ్చిన కేసిఅర్ దళితులన్ని ముఖ్య మంత్రిని చేయకపోగా దళితులు సాగుచేసుకుని జీవనం సాగించే భూముల ను భలవంతంగా తీసుకోవడం దుర్మార్గమన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు ఎవ్వరూ వ్యతిరేకం కాదని అయితే పరిశ్రమల ఏర్పాటు కోసం రైతుల వద్ద నుండి తీసుకునే భూసేకరణ తప్పన్నారు. నిబందనలకు లోబది రైతులకు అన్యాయం జరుగకుండా భూసేకరణ జరగాలని ఆయన సూచించారు. చట్టానికి లోబడి పాలకులు ఇప్పటికైనా రైతుల వద్దనుండి తీసుకునే భూములకు న్యాయమైన దరలు అందించాలన్నారు. ఇప్పటికి భూసేకరన ద్వారా నష్ట పోయిన రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు అన్యాయం జరిగితే కాంగ్రేస్ పార్టీ చూస్తు ఉరుకోదని రైతుల పక్షాన నిలబడి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తుందని తెలిపారు. హైద్రాబాద్ గ్రీన్ ఫార్మా సిటి ఏర్పాటు కోసం అనాడు టిఅర్ఎస్ పార్టీ ప్రభుత్వం భూసేకరణ ప్రారంబిస్తే అనాడు కాంగ్రేస్ పార్టీలో ఉన్న పి సబితాఇంద్రారెడ్డి రైతులకు అండగా నిలవాలని కాంగ్రేస్ పక్షాన పోరాటంచేశారని ఫార్మా కంపనీలు వస్తే ఈ ప్రాంతంలో కాలుష్యం పెరిగిపోతుందని ప్రజలకు ముప్పు ఉంటుందని పేర్కొన్నారని భూసేకరణ జరిగితే రైతులకు నష్ట పరిహారం ఎక్కువ ఇవ్వాల ని డిమాండ్ చేశారన్నారు. సబితారెడ్డి పార్టీ మారి అధికార పార్టీలోకి వెల్లిన తరువాత రైతుల గోడు పట్టించుకోలేదని పరిశ్రమలు వస్తేనే అభివృద్ధి జరుగుతుందని ప్రజలను మోసం చేస్తు ప్రభుత్వం ఇచ్చే పరిహం ఎక్కువే అన్నట్లు మాట్లాడు తున్నా రని ఇది అన్యాయమని నర్సింహ్మారెడ్డి అవేదన వ్యక్తం చేశారు. కోర్టు తీర్పుకు లోబడి నడుచుకోవాలని ఇప్పటి దరలప్రకారం బాదిత రైతులందరికి ఎకరాకు రూ కోటి యాబై లక్షలు నష్ట పరిహారం ఇవ్వాలని, జీవనోపాది చూపాలని అయన డిమాండ్ చేశారు.

## తహసీల్దార్‌ను సన్మానించిన గ్రామస్థులు



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న ఉపసర్పంచ్

**కొత్తూర్, ఆగస్టు 5. ప్రభాతవార్త :**
కొత్తూర్ నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన కె.జానకిను పెంజర్ల ఉప సర్పంచ్ పాముల రమేష్, ఉద్యమ నేత ఎర్రోళ్ల జగన్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా ఉపసర్పంచ్ మాట్లాడుతూ.... మండలంలో రిసర్వే పనులను వేగవంతం చేయాలని, రెవెన్యూ పరమైన సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని నూతన తహసీల్దార్‌ను ఉపసర్పంచ్ పాముల రమేష్ కోరారు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశాల భీమయ్య, పాముల శేఖర్, జంగయ్య తదితరులు ఉన్నారు.

## శాంతి అనాధాశ్రమానికి ఆర్థిక సహాయం



బాకారంలో ఉన్న శాంతి అనాధాశ్రమానికి ఆర్థిక సహాయం అందించిన టిపిసిసి రాష్ట్ర నాయకుడు షాబాద్ దర్శన్

**మొయినాబాద్, ఆగస్టు 5 ప్రభాతవార్త:**
టిపిసిసి రాష్ట్ర నాయకుడు షాబాద్ దర్శన్ మండలంలోని బాకారంలో ఉన్న శాంతి అనాధాశ్రమానికి శనివారం ఆర్థిక సహాయం అందించారు. అనాధాశ్రమంలో ఉన్న విద్యార్థులకు ఒక పూట విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా షాబాద్ దర్శన్ మాట్లాడుతూ అనాధలు అనగా దేవుని బిడ్డలని దేవునికి ప్రతిరూపంగానే అనాధలుగా పిలువ బడతారని అన్నారు. ముఖ్యంగా యువత ఎన్నో అనవసరమైన ఖర్చులతో, విలాసాలు పార్టీల పేరుతో విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నారని అన్నారు. అటువంటి వృధా ఖర్చును అనాధ పిల్లలకు ఆకలి తీర్చేందుకు వినియోగిస్తే ఎంతో బాగుంటుందని అన్నారు. ఆకలిని తీర్చడం దేవునికి నైవేద్యం పెట్టినట్లేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలకు నోట్ పుస్తకాల పంపిణీ



విద్యార్థినిలకు నోట్ పుస్తకాలు, ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేస్తున్న ఎంపిపి కొప్పు సుకన్యభాష

**యాచారం, ఆగస్టు 5 ప్రభాతవార్త**
యాచారం మండల కేంద్రంలోని బీసీ బాలికల వసతి గృహంలోని 60 మంది పేద విద్యార్థినిలకు ఎంపిపి కొప్పు సుకన్య భాష చేతుల మీదుగా శనివారం నోట్ పుస్తకాలు, బ్లాంకెట్స్, ప్లేట్లు, గ్లాసులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి కొప్పు సుకన్య భాష మాట్లాడుతూ విద్యార్థినిలు ప్రభుత్వం అందజేస్తున్న మౌళిక సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ మంచిగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజేందర్, వార్డెన్ సరిత, స్వరూప, కార్యదర్శి తిరుపతయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**కొడంగల్ రూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్తః**
తల్లిపాల వారోత్సవాలను కొడంగల్ మండల పరిధిలోని రావుల్‌పల్లి, అన్నారం గ్రామాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన తల్లి పాల వారోత్సవాల్లో అంగన్‌వాడీ టీచర్‌లు చిన్నారులతో ర్యాలీలు నిర్వహించి తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణి మహిళలకు శ్రీమంతాలు నిర్వహించారు. పుట్టిన బిడ్డకు తల్లి ముర్రుపాలు ఇవ్వడం ఎంతో శ్రేయస్కరం అన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు రమేశ్‌రెడ్డి, టి.అనితాపకీరప్ప, ప్రజాప్రతినిధులు రెడ్డప్ప దేశ్‌ముఖ్, అంగన్‌వాడీ టీచర్‌లు సుధినరాణి, షైజాది, పద్మ, విద్యులత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దశమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దౌల్తాబాద్ నూతన తహసీల్దార్‌గా విజయ్‌కుమార్

**దౌల్తాబాద్, ఆగస్టు 5 ప్రభాతవార్తః**
దౌల్తాబాద్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నూతన తహసీల్దార్‌గా సి.విజయ్‌కుమార్ శనివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రైతు, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. గతంలో సంగారెడ్డి జిల్లా కోహీర్ మండల తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన ఆయన దౌల్తాబాద్ మండలానికి బదిలీపై వచ్చినట్లు తెలిపారు.

## సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణకు తరలిరావాలి

**కడ్తాల్,ఆగస్టు 5 ప్రభాతవార్త :**
నేడు కందుకూరు పట్టణంలో బహుజన విప్లవ కారుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణ ఆదివారం ఉదయ 10 గం.లకు రాష్ట్ర మంత్రి గౌడ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఆవిష్కరించబడుతుంది. కడ్తాల్ మండలంలోని అన్ని గ్రామాల నుంచి గౌడ సంఘం నాయకులు, గీత కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కడ్తాల్ మండల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మల్లేష్‌గౌడ్ కోరారు.

## జిల్లా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



జిల్లా మహాసభల గోడపత్రికను విడుదల చేస్తున్న తహసీల్దారు విజయ్‌కుమార్

**జిల్లెడు చౌదరిగూడ, ఆగస్టు 5,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో శనివారం పోటో, మిడియో గ్రాపర్ల జిల్లా మహాసభల గోడ పత్రికను తహసీల్దారు విజయ్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోటో, విడియో గ్రాపర్ల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు సైదు మాట్లాడుతూ జిల్లా సహాసభలను మండలంలోని పోటో, విడియో గ్రాపర్లు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాకుబ్, దత్తు, మల్లెష్, బాలు, శేఖర్, రాజు. అన్వర్, బాల్‌కాజు, రాము, నర్సింహా, సోమేష్, యాదగిరి పాల్గొన్నారు.

## బిజెపికి రాజీనామ చేసిన నాయకులు

**జిల్లెడు చౌదరిగూడ, ఆగస్టు 5,(ప్రభాతవార్త):**
భారతీయ జనాత పార్టీకి రాజినామ చేస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు శనివారం ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డికి రాజినామ పత్రాలను అందజేసి వాటిని ఆమోదించాల్సిందిగా కోరారు. మండలంలోని పద్మారం, లక్ష్మీదెవిపల్లి, గాలిగూడ, ఎల్కగూడ గ్రామాలకు చెందిన బీజెపి నాయకులు పార్టీకి రాజీనామ చేస్తున్నట్లు ప్రకటించారు. రాజనామ చేసిన వారిలో శ్రీకాంత్‌గౌడ్, గణెష్, శ్రీవకుమార్, లింగం, వెంకటేష్, శ్రీశైలం, శేఖర్, హాన్మంత్, ప్రశాంత్, హారీష్‌రెడ్డి, రామకృష్ణ, మల్లెష్‌లతో పాటు మరి కొంతమంది ఉన్నారు.

## వెంకట్రావుపేట గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



**తలకొండపల్లి ఆగస్టు5,ప్రభాతవార్త :**
ఉచిత వైద్య శిబిరాలను ప్రతినిరుపేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పలువురు నాయకులు పేర్కొన్నారు.శనివారం తలకొండపల్లి మండల పరిధిలోని వెంకట్రావు పేట గ్రామంలో ఆగస్త్య ఆస్పత్రి డాక్టర్ జాంప్లా నాయక్, కార్డియో దోరాసిక్ సర్జన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరానికి సుమారు 600మంది పాల్గొని చికిత్సలు చేయించుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్లను ,సిబ్బంది సర్పంచ్ కెచ హైమావతి రమేష్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు దశరథ నాయక్,మాజీ ఎంపిపి లక్ష్మీదేవి రఘురాములు ,బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రాజు,మహేష్,ఎండి గౌసుద్దీన్,ఐలయ్య, ధనుంజయ్,ఆవంచ వెంకట్ రెడ్డి,భరత్,వైద్య సిబ్బంది,పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి నిరంతర శ్రమ



శంకర్‌పల్లి మండలం ప్రొద్దుటూరులో రూ.6 లక్షల వ్యయంతో చేపట్టే అండర్ గ్రౌండ్ డ్రైయినేజీ పనులను ప్రారంభించిన ఎంపిటిసి ప్రవళిక వెంకట్‌రెడ్డి

**శంకర్‌పల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త:**
ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు శక్తి కొలది కృషి చేస్తున్నామని ప్రొద్దుటూరు ఎంపిటిసి ప్రవళిక వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లి మండలం ప్రొద్దుటూరు గ్రామంలో రూ.6 లక్షలతో చేపట్టే అండర్ గ్రౌండ్ డ్రైయినేజీ పనులకు గ్రామ సర్పంచ్ ఏనుగు నర్సింహారెడ్డితో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తోందని పేర్కొన్నారు. రైతు బంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్, నిరుపేదలకు ఆసరా పింఛన్లు, ఆడపిల్లలకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ తదితర పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కుతుందని అన్నారు. రుణ మాఫీ చేపట్టి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మాజీ ఎంపిటిసి, జిల్లా ఎంపిటిసిల ఫోరం ఉపాధ్యక్షుడు బొల్లారం వెంకట్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఏనుగు నర్సింహారెడ్డి, ఉప సర్పంచ్ మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు బండ నర్సింహ, రాములు, అజేందర్‌రెడ్డి, పాల్గొన్నారు.

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



తల్లిపాల వారోత్సవాల్లో మాట్లాడుతున్న సర్పంచ్ సిద్దులు



అకులమైలారం గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జరిగిన తల్లిపాల వార్సోవాలు



గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడి, ప్రభుత్వ పాఠశాల సిబ్బంది

**శంషాబాద్ మండలంలో...**

**శంషాబాద్ ఆగస్టు5,ప్రభాతవార్త :** మురుపాలు తల్లి బిడ్డల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని నర్కుడ సర్పంచ్ సునీగంటి సిద్దులు అన్నారు.తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా శనివారం నర్కుడ గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సునిగంటి సిద్దులు మాట్లాడుతూ....ముర్రుపాలు తల్లిబిడ్డకు ఎంతో మేలు జరుగుతుందని క్యానర్సర్ వచ్చే ప్రమాదం నుండి సురక్షితంగా ఉందవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సభ్యుడు కుమార్ గౌడ్,ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుగుణ, యాదమ్మ,ఆశవర్కర్ ఆర్.విజయలక్ష్మి,అంగన్‌వాడీ టీచర్లు,మహేశ్వరి నలిని, శివలిల గ్రామ మహిళలు పాల్గొన్నారు.

**కందుకూరు మండలంలో...**

**కందుకూరు ఆగస్టు5,ప్రభాతవార్త :** తల్లిపాలు చిన్నారుల జీవితంలో మృతంలా పనిచేస్తుందని పుట్టిన బిడ్డకు తల్లి పాలు పట్టిచాలని దాని ద్వారా తల్లి బిడ్డ అరోగ్యంగా ఉంటారని అకులమైలారం సర్పంచ్ గొరిగె కళమ్మరాజు పేర్కొన్నారు. తల్లి పాల వారోత్సవాలలో బాగంగా శనివారం అకులమైలారం గ్రామంలో ఐసిడిఎస్ వారి అద్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ కళమ్మ మాట్లాడుతు తల్లి గర్బంనుండి బిడ్డ జన్మించగానే తల్లిపాలే అదారం గా జీవనం ప్రారంబ మవుతుందన్నారు. ప్రసవానంతరం తలిపాలు పిల్లకు అమృతంలా అరోగ్యాన్ని అందించే వరప్రదాయనిగా పనిచేస్తుందన్నారు. బిడ్డకు పాలు ఇవ్వడంద్వారా తల్లికి ఎలాంటి నష్టం ఉండదని ఎలాంటి సమస్యలు రావన్నారు. అయితే బాలింతలు మంచి ఫోషకాహరాన్ని తీసుకుంటే చిన్నారులకు కావలసిన ఫోషకాలను పాలరూపంలో అందిచే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ తల్లి పాల వరోత్సవాల కార్యక్రమం ప్రజలలో అవగాహన పెంచేదిగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యాదయ్య, అంగన్‌వాడీ సూపర్వైజర్ శ్రీలత, అంగన్‌వాడీ టీచర్ వనజ, పుష్పలత, లక్ష్మి, సంతోష తోపాటు మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

**జిల్లెడు చౌదరిగూడ మండలంలో..**

**జిల్లెడు చౌదరిగూడ, ఆగస్టు 5,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని గుర్రంపల్లి గ్రామంలో శనివారం తల్లిపాల వారోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రం ఆద్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించి తలిపాల ఆవస్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్యామచారి, కృష్ణవేణి, అంజనేయులు, ఉన్నారు.

## మున్సిపల్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

**-ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు మెమోరాండం అందజేత**



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న మున్సిపల్ సిబ్బంది

**శంషాబాద్ ఆగస్టు5,ప్రభాతవార్త :**
శంషాబాద్ మున్సిపల్‌లో పనిచేస్తున్న సిబ్బందిని పర్మినెంట్ చేయించాలని కోరుతూ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు శనివారం మెమోరాండం అందజేశారు.శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలో దాదాపు 2050 మంది ఉద్యోగులు కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నారని వారందరినీ పర్మినెంట్ ఉద్యోగులుగా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. మున్సిపల్ పరిధిలో వివిధ విభాగాలలో పనిచేస్తున్న వారందరిని వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు.దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఈ అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చినట్లు రంగారెడ్డి జిల్లా మున్సిపల్ కార్మికుల సంఘం సలహాదారుడు నాగేష్ గెలిపారు.ఆయనతో పాటు ఎస్ .రవి ఖదీర్,పి. సంజీవ,డి.యాదగిరి,సిద్దులు,తదితరులు ఎమ్మెల్యేను కలిశారు.

## దోమల బారి నుండి రక్షణ కల్పిస్తాం

**-మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మామహేందర్ రెడ్డి**



**శంషాబాద్ ఆగస్టు5,ప్రభాతవార్త :**
శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని ప్రజలందరికి దోమల నుండి పూర్తి రక్షణ కల్పిస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మామహేందర్ రెడ్డి హామీ ఇచ్చారు.భారీ వర్షాలు కురిసి వెలిసినందున బస్తీలలో ఇళ్ల పరిసరాలలో డ్రైనేజీల వద్ద నిలిచి ఉండే నీటిలో దోమలు పెరిగే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యగా దోమల నివారణ మందులు పిచికారి చేయించుకున్నట్లు ఆమె తెలిపారు.ముందుగా శనివారం తన వార్డులో దోమల నివారణ మందను పిచికారి చేయడాన్ని ఆమె ప్రారంభించారు.అన్ని వార్డులలో బస్తీలలో ముఖ్యంగా మురికివాడలు చిన్న చిన్న గల్లీలలో వీటిని తప్పకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆమె ఆదేశించారు.సీజనల్ వ్యాధులు కూడా ప్రభలే ప్రమాదం ఉన్నందున ప్రజలు కూడా జాగ్రత్తగా వ్యవహరించాలని సుష్మామహేందర్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు,శానిటేషన్ ఇన్స్‌పెక్టర్ లక్ష్మయ్య,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ అనిల్,పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్‌కు స్వాగతం



నూతనంగా బదిలీపై వచ్చిన తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్ శాలువతో సన్మానిస్తున్న బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాములుయాదవ్,

**కోట్‌పల్లి, ఆగస్టు 5,ప్రభాతవార్త :**
నూతనంగా బదిలీపై వచ్చిన తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్‌కు శనివారం నాడు బంట్వారం మండల తహశీల్దార్ కార్యాలయంలో ఆయనకు స్వాగతం పలుకుతూ అయనకు శాలువతో సన్మానించారు. ఈసందర్భంగా మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు రాములుయాదవ్ మాట్లాడుతూ. రెవెన్యూ సమస్యలు ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించే దిశగా చూడాలని వారు పేర్కొన్నారు ఈకార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు సుదర్శన్‌రెడ్డి, మండల రైతుబంధు అధ్యక్షులు ఖాజాపాష, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ పీపుల్ లీడర్ ఎన్నికలు



**తాండూరు టౌన్ ఆగస్టు5,ప్రభాతవార్త :**
తాండూరు పట్టణంలోని శ్రీ నేతాజీ గురుదేవ్ గురుకుల్ పాఠశాలలో శనివారం స్కూల్ పీపుల్ లీడర్ ఎన్నికల పోటీ నిర్వహించారు.అందులో భాగంగా పాఠశాల విద్యార్థులు ,ఉపాధ్యాయులు,డైరెక్టర్ మణిమాల,పాఠశాల ప్రిన్సిపాల్ శివలీల తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.పాఠశాలలో మొత్తం 17 మంది విద్యార్థులు పోటీలో పాల్గొనగా అందులో విజేతగా మురళీ మనోహర్ రెడ్డి మొదటి స్థానంలో 67 శాతం ఓటింగ్‌తో గెలుపొందాడు.రెండవ స్థానంలో వైష్ణవి 45శాతం ఓటింగ్‌తో నిలిచింది.ఈ ఎన్నికలు నిర్వహించడం వలన విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొందచడే కాకుండా విద్యార్థి దశ నుండే నాయకత్వ విలువలు తెలుసుకుని మంచి నాయకులుగా తయారవుతారని డైరెక్టర్ మణిమల,ప్రిన్సిపాల్ శివలీలలు పేర్కొన్నారు.

## ఆపదలో ఉన్న మనిషిని ఆదుకోవడం ముఖ్యం

**-కాంగ్రెస్ సీనియర్ నాయకులు, నర్సిములు**

**కోట్‌పల్లి, ఆగస్టు 5,ప్రభాతవార్త;**
అధికారం ముఖ్యం కాదని అపదలో ఉన్న మనిషిని అదుకోవడం ముఖ్యమని బంట్వారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సిములు అన్నారు. శనివారం నాడు బంట్వారం మండల కేంద్రంలో సల్బాత్తాపూర్ గ్రామానికి చెందిన మొండి అనందం, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడని అన్నారు. అనందం వారి కుటుంబానికి కొంత ఆర్థిక సాయం మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ ఇవ్వడంతో వారికి కుటుంబానికి ఆర్థిక సాయం చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు, అయన వెంట సీనియర్ నాయకులు పురుషోత్తంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు, నర్సిములు,పురుషోత్తంరెడ్డిలు,

# గెలుపులో యువజన కాంగ్రెస్ కీలకం కావాలి

**-కాంగ్రెస్ నేత సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి**



యువజన కాంగ్రెస్ సమావేశంలో కరపత్రాలను విడుదల చేస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

**ఆమనగల్లు, ఆగస్టు5, ప్రభాతవార్త:**
వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడంలో యువజన కాంగ్రెస్ కీలకపాత్ర పోషించాలని కాంగ్రెస్ నేత సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. శతాబ్ద చరిత్ర కల్గిన కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు ఎల్లప్పుడూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికే కట్టుబడి ఉంటాయన్నారు. ఆమనగల్లు పట్టణంలో శనివారం యువజన కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన ముఖ్య నాయకులు హాజరు కాగా, సమావేశానికి సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వివిధ అంశాలపై చర్చించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ ముందుకు సాగాలన్నారు. ఎన్నికల హామీలను గడపగడపకు చేర్చి ప్రజలకు వివరించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాల పట్ల ప్రజలను చైతన్యవంతం చేస్తే కాంగ్రెస్ పార్టీ సులువుగా విజయం సాధిస్తుందన్నారు. రెండు ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని, దేశ సమగ్రాభివృద్ధి సాధించాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని రాఘవేందర్‌రెడ్డి అన్నారు. యువజన కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసే దిశగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ పార్టీపై విశ్వాసంతోనే రాష్ట్రంలో చేరికలు జరుగుతున్నాయని, దీనిని స్ఫూర్తిగా తీసుకుని పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పనిచేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రవికాంత్‌గౌడ్, తాలూకా అధ్యక్షులు రాపోతు అనిల్‌గౌడ్, వివిధ మండలాల అధ్యక్షులు గుజ్జల మహేశ్, శ్రీరాములు, అండేకర్ రాజశేఖర్, దళపతిగౌడ్, జంగయ్యగౌడ్, శివ, భానుకిరణ్, శ్రీపతి, గౌని సురేష్‌గౌడ్, నవీన్, అభినవ్, రమేశ్, వసురాం, ఆంజనేయులు, ఇమ్రాన్, మల్లేశ్, సైదులు, గణేశ్, చందుహాజన్, సురేష్‌నాయక్, శివ, రాజేశ్, రాజేందర్ తదితరులు ఉన్నారు.

# కోహీర్ శ్రీనివాస్ ఖబర్దార్

**-వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేది లేదు**
**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపాల్**

**పెద్దేముల్, ఆగస్టు 5, ప్రభాతవార్త:**
కోహీర్ శ్రీనివాస్ ఖబర్దార్, వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేదిలేదని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొండాపూర్ గోపాల్ హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులపై మండల బిఆర్‌ఎస్‌పార్టీ అధ్యక్షులు కోహీర్ శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తు, కాంగ్రెస్‌పార్టీ అధ్వర్యంలో శనివారం పెద్దేముల్ మండల కేంద్రంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీన్‌కుమార్, సీనియర్ నాయకులు, న్యాయవాది ఎల్లారెడ్డి,తట్టెపల్లి యంపిటిసి శంకర్ మాట్లాడుతూ కోహీర్ శ్రీనివాస్ రాజకీయ వ్యభిచారీగా పార్టీలు మారుస్తు కాంగ్రెస్ నాయకులపై లేనిపోని విమర్శలు చేస్తే ఊరుకునేదిలేదని హెచ్చరించారు. రుణమాఫీ, పెన్షన్, రైతుబంధు, డబుల్ బెడ్ రూంఇండ్లు, నిరుద్యోగ భృతి తదితర విషయాలలో కేసిఆర్ సర్కార్ ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. పెద్దేముల్ మండలం కాంగ్రెస్‌పార్టీకి కంచుకోటని, ప్రస్తుతం బిఆర్‌ఎస్‌లో ఉన్న యంపిపి, యంపిటిసిలు కాంగ్రెస్‌లో గెలిచివారేనని అన్నారు. సొమ్ము ఒకడిది సోకు ఒకడిది అన్న చందంగా బిఆర్‌ఎస్ నాయకులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ హయంలోనే ఇందిరమ్మ ఇండ్లు,పావల వడ్డీ రుణాలు, ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్ తదితర పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని గుర్తుచేశారు. ఆర్‌టిసిలో పనిచేస్తున్న ఉద్యోగులను,ఫీల్డ్ అసిస్టెంట్లను తీసివేయడం మళ్ళీ వారిని విధుల్లోకి తీసుకోవడం దీనికోసం బిఆర్‌ఎస్ నాయకులు పాలాభిషేకం చేయడంలో అర్ధమేముంది అని ప్రశ్నించారు. బిఆర్‌ఎస్ పాలనలో ప్రజలు విసిగిపోయారని, రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాము నాయక్, డివై నర్సిములు, బోయిని అంజిలయ్య, గోపాల్, ఆర్.మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

# హైకోర్టు తీర్పు హర్షణీయం

**-సిపిఎం జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్

**యాచారం, ఆగస్టు 5 ప్రభాతవార్త**
ఫార్మా రైతుల పక్షాన హైకోర్టు ఇచ్చిన తీర్పు హర్షణీయమని సిపిఎం జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ తెలిపారు. శనివారం యాచారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2015లో ఫార్మాసిటీ కోసం భూసేకరణ చేస్తామని నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ఆ నోటిఫికేషన్‌కు వ్యతిరేకంగా మొదటగా రైతులను చైతన్యం చేసి పోరాడింది సిపిఎం పార్టీయేనని స్పష్టం చేశారు. విషం చిమ్మే విషతుల్య కంపెనీలు ఇక్కడ ఏర్పాటు చేయవద్దని ప్రభుత్వానికి వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమం సాగించామన్నారు. ఒకవేళ భూసేకరణ చేస్తే 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు. చట్టం ప్రకారం రైతులకు వర్తించే నిబంధనలను అమలు చేయాలన్నారు. తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ వరకు ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌లోని నిబంధనలు అమలు చేయకుండా రైతులకు మోసం చేసి భూసేకరణ చేశారని, రైతుల పక్షాన ఉద్యమించిన సిపిఎం నాయకులను ప్రభుత్వం కక్ష కట్టి జైలులో పెట్టారన్నారు. అక్రమ కేసులు బనాయించి వేధింపులకు గురి చేశారన్నారు. ఏదేమైనా ఫార్మా రైతులకు న్యాయం చేయాలని వారి పక్షాన ఎర్ర జెండా అండగా నిలిచిందని గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం 2013 భూసేకరణ చట్టం ప్రకారం రైతులందరికీ పరిహారం ఇచ్చి, పునరావాసాన్ని కల్పించాలని ఆయన డి మాండ్ చేశారు. హై కోర్టు తీర్పు రైతుల పక్షాన రావడాన్ని సిపిఎం స్వాగతి స్తుందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి. మధు సూదన్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు పి. అంజయ్య, మండల కమిటీ సభ్యులు, నానక్‌నగర్ సర్పంచ్ దంతుక పెద్దయ్య, ఆలంపల్లి జంగయ్య, చందునాయక్, తావునాయక్, ఫౌలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకే తన జీవితం అంకితం

**-తట్టెపల్లి సహకార సంఘం అభివృద్ధికి ఎంతో కృషి చేసా**
**-మాజీ డిసిసిబి చైర్మెన్ లక్ష్మారెడ్డి**

**పెద్దేముల్, ఆగస్టు 5, ప్రభాతవార్త:**
ప్రజలకు సేవ చేసేందుకు తన జీవితం అంకితం చేస్తానని మాజీ డీసిసిబి చైర్మెన్, ప్రస్తుత పీఏసిఎస్ చైర్మెన్ పి.లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం పెద్దేముల్ మండలంలోని తట్టెపల్లి సహకార సంఘంలో రైతులతో కలిసి ఆయన వరుసలో నిలబడి యూరియ సంచులు తీసుకున్నారు. ఈ సందర్భంగా పి.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తాను చైర్మెన్ అయిన, రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తినేనని అందుకు రైతులతో కలిసి యూరియ సంచులు తీసుకున్నానని అన్నారు. తట్టెపల్లి సహకార సంఘం అభివృద్ధికి ఎంతో కృషిచేసానని, ఇంకా కృషిచేస్తానని అన్నారు.నూతన కార్యాలయముతో పాటు సహకార సంఘంలో ఎరువుల నిల్వకోసం పెద్ద గోదాము నిర్మించామని గుర్తుచేశారు.అంతేగాకుండా రైతులకు కావలసిన ఎరువులను సకాలంలో వారికి అందజేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం యూరియ కొరత ఉన్న ఇప్పటి వరకు 500 టన్నుల పైగా తెప్పించి రైతులకు సరఫరా చేసామని అన్నారు. మునుముందు కూడా రైతులకు కావలసినంతా ఎరువులను తెప్పించి వారికి అందజేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతే దేశానికి వెన్నెముక అని, రైతు లేనిదే రాజ్యము లేదని, అందుకు రైతుల సంక్షేమం కోసం అలుపెరుగని కృషిచేస్తానని అన్నారు.



యూరియ సంచులను మోస్తున్న పి.లక్ష్మారెడ్డి

**ఎమ్మెల్యే బరిలో ఉంటా : మాజీ డిసిసిబి చైర్మెన్ పి.లక్ష్మారెడ్డి**

రానున్న అసెంబ్లి ఎన్నికలలో తాను ఎమ్మెల్యే బరిలో ఉంటానని మాజీ డిసిసిబి చైర్మెన్, ప్రస్తుత తట్టెపల్లి పిఏసిఎస్ చైర్మెన్ పి.లక్ష్మారెడ్డి అన్నారు.బిజెపి పార్టీ టికెట్ ఇచ్చిన, ఇవ్వకపోయిన తాను తాండూరు అసెంబ్లి స్థానానికి ఎమ్మెల్యేగా పోటి చేస్తానని అన్నారు. గతం నుంచి ఇప్పటి వరకు తనకు ప్రజాదరణ ఉన్నం దున రెండు సార్లు సర్పంచ్‌గా, రెండు సార్లు పిఏసిఎస్ చైర్మెన్‌గా, డీసిసిబి చైర్మెన్ గా, తాండూరు మునిసిపల్ చైర్మెన్‌గా విజయం సాధించానని అన్నారు. ప్రజల ఆదరణకు తనకు ఉందని వారి మద్దతుతో ఎమ్మెల్యేగా పోటిచేస్తానని స్పష్టంచేశారు.

## పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లిపాలు తాగించాలి

**-ఐసీడీఎస్ సీడీపీఓ కాంతారావు**



తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో మాట్లాడుతున్న ఐసీడీఎస్ సీడీపీఓ కాంతారావు

**కోట్‌పల్లి, ఆగస్టు 5,ప్రభాతవార్త :** పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లిపాలు త్రాగించాలని ఐసీడీఎస్ సీడీపీఓ కాంతారావు అన్నారు. కోట్‌పల్లి మండల కేంద్రంలో ఐసీడీఎస్ అధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ. పుట్టిన బిడ్డకు తప్పనిసారిగా 6, నెలలు వరకు తల్లిపాలు తాగించాలన్నారు. తల్లికి అదనపు ఆహరంతో పాటు 2, సంవత్సరాలు వరకు తల్లిపాలు తాగించాలని అంగాన్‌వాడీ కార్యకర్తలకు బాలింతలకు, గర్భిణీలకు సూచించారు. తల్లిపాలల్లో వ్యాధి నిరోదక శక్తి అధికంగా ఉంటుందన్నారు. తల్లిపాలు తాగిన వారిలో జ్ఞాపక శక్తి అధికంగా ఉండటంతో పాటు శరీర ఎదుగుదల బాగా ఉంటుందన్నారు. తల్లిపాలు తాగని వారిలో తరచూ వ్యాధుల భారిన పడే అవకాశం ఉంటుదన్నారు.అనంతరం చిన్నారులకు అన్నప్రసన్న, అక్షరభ్యాసం చేయించారు,ఈకార్యక్రమంలో కోట్‌పల్లి గ్రామ సర్పంచు నక్కల విజయలక్ష్మి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ధనలక్షి, వైద్యాధికారి గీత, గర్బిణీలు, బాలింతలు, కిశోర బాలబాలికలు, అయా గ్రామాల అంగాన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## అనాధ కుటుంబాలకు ఆర్థిక సహాయం

**బొంరాస్‌పేట్,ఆగస్టు5,ప్రభాతవార్త :**
కిసాన్‌బంధు సతీష్,స్నేహ సౌజన్యంతో టీవివి రాష్ట్రకార్యదర్శి రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో బొంరాస్‌పేట్ మండల కేంద్రంకు చెందిన అనాధ కుటుంబాలకు ఆర్థికసహాయంను అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబలలో పెద్దను కోల్పోయిన భాగ్యలక్ష్మికి పదివేల రూపాయల ఆర్థికసహాయంను అందించడం జరిగిందని,గత మూడు సంవత్సరాల నుండి ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వారు తెలిపారు.అనాధ కుటుంబాలకు సేవచేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాపిరెడ్డి,ఉపాధ్యాయ సంఘాల నాయకులు అనిల్‌కుమార్,గౌరారం గోపాల్,శ్రీనివాస్,అనిత ఠాకూర్, శ్రీప్రియ, సునీత, విజయలక్ష్మి,సీఆర్‌పిలు,ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.



ఆర్థికసహాయం అందిస్తున్న ఉపాధ్యాయులు.

## రెడ్ క్రాస్ సొసైటీ సేవలు విస్తృతపరచాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్**



రెడ్ క్రాస్ సొసైటీ నూతన కమిటీతో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

**వికారాబాద్,ఆగష్టు 5, ప్రభాతవార్త:**
రెడ్ క్రాస్ సొసైటీ సేవలు విస్తృతపర్చాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి, వికారాబాద్ జిల్లా సర్వ సభ్య సమావేశం శనివారం పట్టణంలోని శ్రీ సాయిరాం ఆసుపత్రి ప్రాంగణంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సర్వసభ్య సమావేశములో జిల్లా రెడ్ క్రాస్ సొసైటి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ గా సాయి చౌదరి, వైస్ చెర్మన్ గా సత్యన్నారాయణ గౌడ్, కోశాధికారిగా డాక్టర్ గంట దాలి నాయుడు, మేనేజింగ్ కమిటీ సభ్యులుగా నరసింహారెడ్డి, సుధాకర్‌రెడ్డి, బసవేశ్వర్, డాక్టర్ సాయి ప్రత్యూష్ గౌడ్, వేణుగోపాల్, అంబాదాస్ ల ు ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శంకరచారి, జిల్లా సహకార సొసైటి సీనియర్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ అజ్మత్ పాషా తదితరులు పాల్గొన్నారు

## సామాజిక సేవే లక్ష్యం .!

**- రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్**



విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్న శుభప్రద్ పటేల్.

**తాండూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త :**
సామాజిక సేవే లక్ష్యంగా ఎస్‌ఎస్‌పి చారిటబుల్ ట్రస్ట్ పనిచేస్తుందని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ అన్నారు. శనివారం శుభప్రద్ పటేల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీవాణి ఆద్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ హాజరై విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. శుభప్రద్ పటేల్ చారిటబుల్ ట్రస్ట్ సామాజిక సేవే లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. నిరుపేద విద్యార్థులను ప్రోత్సహించేందకు ఉచితంగా నోట్ బుక్స్‌ను అందజేయడం జరిగిందని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు ప్రైవేట్ కళాశాలలకు ధీటుగా ఫలితాలు సాధించడం శుభపరిణామమన్నారు. అదేవిధంగా గతంలో కళాశాల మైదానంలో ఈవ్‌టీజింగ్ సమస్యను పరిష్కరించిన శుభప్రద్ పటేల్‌కు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామాంజనేయులు, నాయకులు ముస్తఫా పటేల్, అబిద్ చౌష్, యువసేన సభ్యులు భాను ప్రసాద్, కుర్వ బాలు, శ్రీశైలం, బాలు గౌడ్, రాము గౌడ్, నరేష్ గౌడ్, సచిన్, విజయ్, చందు, విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అవుశాపూర్ ప్రభుత్వ పాఠశాలలో అదనపు గది నిర్మాణానికి భూమిపూజ



అవుశాపూర్ ప్రభుత్వ పాఠశాలలో అదనపు గది నిర్మాణం కొరకు భూమిపూజ చేస్తున్న ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 5, ప్రభాతవార్త:**
పాఠశాల స్థాయిని బట్టి ప్రభుత్వం టీచర్లను నియమించకుండా ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరినవలభిస్తుందని ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం మండల పరిషత్ నిధులతో నిర్మించే అదనపు గదికి ఎంపీపీ కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. గ్రామ సర్పంచ్ ఏనుగు కావేరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో తరగతులను బట్టి ఉపాధ్యాయులను ప్రభుత్వం నియమించడం లేదని అన్నారు. బీద పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యావ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహారించడమే కాకుండా గొప్పగా అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటుందని అన్నారు. ప్రభుత్వాలు విద్యార్థుల జీవితాలతో ఆటాలడటం సరికాదని అన్నారు. ఈ కారక్రమంలో సర్పంచ్ ఏనుగు కావేరి, గ్రామ నాయకులు ఏనుగు మశ్చేందర్ రెడ్డి, కంచర్ల వెంకట్ రెడ్డి, వామన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు రవి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత



చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే వ్యక్తిగత సహయకులు శ్రీనివాస్.

**బొంరాస్‌పేట్,కొడంగల్,ఆగస్టు5,ప్రభాతవార్త :**
ముఖ్యమంత్రి సహయనిధి చెక్కులను ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి నివాసంలో వ్యక్తిగత సహయకులు శ్రీనివాస్ బొంరాస్‌పేట్ మండలం ఏర్పుమళ్ళ గ్రామానికి చెందిన సుమలత తండ్రి నర్సింలు అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో పొందుతున్న వారికి 2లక్షలు,కొడంగల్ మండలం అప్పయిపల్లికి చెందిన గుండమ్మ 2లక్షల 50వేల రూపాయల చెక్కులను లబ్దిదారులకు అందించారు.ముఖ్యమంత్రి సహయనిధి నిరుపేదలకు కొండంత అండ అన్నారు.

# నేడు రక్తదాన శిబిరం

**కొడంగల్,ఆగస్టు5,ప్రభాతవార్త :**
ప్రపంచ స్నేహితుల దినోత్సవం సందర్భంగా యువసేన ఫ్రెండ్స్ అధ్వర్యంలో 6వ తేది ఆదివారం నాడు ఉదయం 10గంటలకు కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరంను తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రి వారి సహకారంతో నిర్వహించడం జరుగుతుందన్నారు.ముఖ్య అథితులుగా శ్రీరామ్ జేసిజే కొడంగల్, డా,,రవిశంకర్ డిజీఎచ్,ప్రారంభకులుగా డా,,రవీంద్రయాదవ్ డిప్యూటీ డిఎంఎచ్ఓ,డా,,సాకేత్,రాములు సిఐ,డా,,బస్వరాజ్ అధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది తెలిపారు.యువకులు అధికసంఖ్యలో పాల్గొని రక్తదాన శిబిరంను విజయవంతం చేయాలని అన్నారు.